
మంగళవారం 15, ఏప్రిల్ 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## అంబేద్కర్ అడుగుజాడల్లో టీడీపీ

- దళితుల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య స్పష్టీకరణ
- జయంతి సందర్భంగా నివాళులర్పించిన నేతలు

10

# మళ్లీ.. విదేశీ విద్యాదీవెన



- అంబేద్కర్ జయంతి రోజున సీఎం చంద్రబాబు వరం
- ఎస్సీ పిల్లలకు అత్యున్నతమైన విద్య అందించడమే లక్ష్యం
- మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుకు సిద్ధం
- గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేస్తే... మేము నిర్మిస్తున్నాం..

2

- దళితుల కోసం యుద్ధం చేసిన యోధుడు అంబేద్కర్
- అంబేద్కర్ స్ఫూర్తితో దళిత అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉంది
- అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## బాధ్యతలేని మాటలవి!



- పీ-4 గురించి తెలియనివాళ్లే ఏదో మాట్లాడుతున్నారు
- మీ జీవితంలో ఒక్క కుటుంబాన్నైనా బాగు చేశారా?
- ఆర్థిక అసమానతలు లేకుండా చేయడమే నా జీవితాశయం
- తిరుమలలో గోవులు చనిపోయాయని
- అబద్ధాలు వల్లిస్తున్నారు
- దేవుళ్లపై దాడులు చేసిన వారికి ఇంత భక్తి ఎక్కడిది?
- కుట్రలను ప్రజలకు తెలిసేలా చేయకుంటే సమాజానికే నష్టం
- 'మార్గదర్శి-బంగారు కుటుంబం'లో సీఎం చంద్రబాబు పిలుపు
- పేదలను ఆదుకునేందుకు వచ్చిన మార్గదర్శులకు సన్మానం

3

## చంద్రబాబు సాయంతో ఈ స్థాయికి ఎదిగాం

- గర్వంగా చెప్పుకున్న స్వర్ణలత, అనిల్
- విద్యార్థులతో వర్చువల్‌గా మాట్లాడిన చంద్రబాబు

4

# మీకు అండగా మేమున్నాం




- సీఎం సమక్షంలోనే భరోసానిచ్చిన మార్గదర్శులు
- బంగారు కుటుంబం లబ్ధిదారుల్లో ఆనందం
- పీ-4ను ఉద్యమంలా తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబు

3

## ప్రజలు, కార్యకర్తల ఆమోదంతోనే సీట్లు, పదవులు



- నాయకులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి
- పథకాల అమల్లో వివక్ష ఉండకూడదు...
- అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు
- తప్పుచేసిన వారిని తప్పకుండా శిక్షిస్తాం...
- కార్యకర్తలెవరూ తొందరపడి గీత దాటొద్దు
- కార్యకర్తల సమీక్షలో పార్టీ అధినేత చంద్రబాబు

6

## జగన్‌ది క్షుద్ర రాజకీయం..



- సాక్షి వార్తా పత్రిక కాదు.. వైసీపీ కర పత్రిక
- అంబేద్కర్ పేరెత్తే అర్హత జగన్‌కు లేదు
- స్మృతివనంలో రాజ్యాంగ నిర్మాతకు అవమానం
- ప్రేమతో కాదు..ఓ వర్గంపై కక్షతో దానిని కట్టారు
- తప్పుడు రాతలతో ప్రజలను మోసం చేస్తున్నారు
- అంబేద్కర్ ఆశయాలతో చంద్రబాబు పాలన
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

9

ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల..

## అసమాన ప్రతిభ

- ప్రైవేటు కాలేజీలకు దీటుగా మార్కుల సాధన
- ఇంటర్‌లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులు
- నేడు సన్మానించనున్న మంత్రి లోకేష్
- అవార్డులు అందుకోనున్న 52 మంది ఇంటర్, ఒకేషనల్ విద్యార్థులు

7



## అంబేద్కర్ మార్గం ఎప్పటికీ ఆదర్శనీయం

- మంత్రి లోకేష్ నివాళి

- వివరాలు 7లో..

చైతన్యరథం

# మళ్లీ.. విదేశీ విద్యాదీవెన



- అంబేద్కర్ జయంతి రోజున సీఎం చంద్రబాబు వరం
- ఎస్సీ పిల్లలకు అత్యున్నతమైన విద్య అందించడమే లక్ష్యం
- మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుకు సిద్ధం
- గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేస్తే... మేము నిర్మిస్తున్నాం..
- దళితుల కోసం యుద్ధం చేసిన యోధుడు అంబేద్కర్
- అంబేద్కర్ స్ఫూర్తితో దళిత అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉంది
- అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అమరావతి (చైతన్య రథం): దళితుల కోసం యుద్ధం చేసిన యోధుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆ మహనీయుని స్ఫూర్తితో దళితుల అభ్యున్నతి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఎస్సీ విద్యార్థులు విదేశాల్లో చదవాలన్న కలను మళ్లీ నిజం చేస్తామని, అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను తిరిగి ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. భవిష్యత్‌లో ఎస్సీ పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. గత పాలకులు కక్షపూరితంగా అమరావతిని నాశనం చేశారని, ప్రజల ఆశీస్సులతో ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడారు.

## భారత ప్రజాస్వామ్యానికి దశ - దిశ చూపిన అంబేద్కర్

1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మోవ్ గ్రామంలో అంబేద్కర్ జన్మించారు. ఆ రోజుల్లో బడుగులంటే సమాజంలో చిన్నచూపు ఉండేది. అంటరానితనం, వివక్ష, అసమానత, అవమానాలపై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారు. దళితుల కోసం యుద్ధం చేశారు. 1927లో దళితులకు నీటి హక్కు కల్పించారు. 1930లో కాలారం ఆలయ ప్రవేశం చేయడమే కాకుండా తనవెంట దళితులను ఆలయానికి తీసుకెళ్లారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చాక తొలి మంత్రివర్గంలో కీలకపాత్ర పోషించారు. సామాజిక న్యాయం, మౌలికహక్కులు, సమానత్వం గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. రాజ్యాంగం ఒక పేపరో, పుస్తకం కాదు... పవిత్రమైన గ్రంథం. భారత ప్రజాస్వామ్యానికి దశ, దిశా నిర్దేశించిన వ్యక్తి అంబేద్కర్. ఆయన ఏ ఒక్కరి వ్యక్తో, ఓ వర్గానికో ప్రతినిధి కాదు.. మనందరివాడు అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

## దళితుల సంక్షేమం టీడీపీతోనే

పార్టీ ఆవిర్భావం నుంచీ దళితుల సంక్షేమానికి తెలుగుదేశం పెద్దపీట వేస్తోంది. 2002లో ముందగుడు కార్యక్రమం పెట్టాం. స్టడీ సెంటర్లు పెట్టి ఎస్సీ, ఎస్టీ పిల్లలను చదివించాం. అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా పేద విద్యార్థులను చదివిస్తాం. ఈ పథకాన్ని మరింత మెరుగుపరుస్తాం. గతంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.15 లక్షలు, బీసీ, ఈబీసీ, కాపు, మైనారిటీ విద్యార్థులకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం చేశాం. సుమారు 7 వేలమందిని చదివించాం. ఇందుకోసం రూ.467 కోట్లు వెచ్చించాం. 2014-2019 మధ్య 619 మంది ఎస్సీ విద్యార్థులను, 55మంది ఎస్టీ విద్యార్థులను చదివించాం. ఇందుకోసం రూ.50 కోట్లు ఖర్చు చేశాం. గత ప్రభుత్వం కేవలం 430మందినే చదివించింది. దీన్నిబట్టి పేదలపై వారికి ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. సబ్ ప్లాన్ తెచ్చాం. ఎస్సీ రైతుల కోసం రూ.1,300 కోట్లు, హార్టికల్చర్ రంగంలోని ఎస్సీల కోసం రూ.130 కోట్లు, ఇళ్ల నిర్మాణానికి రూ.1,253 కోట్లు, గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూ.1,200 కోట్లు, జలజీవన్ మిషన్ కింద రూ.478 కోట్లు ఖర్చు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 1,241 ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో 2 లక్షల 35 వేల 600 మంది విద్యార్థులున్నారు. వారికి రూ.1,331 కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాష్ట్రంలో 21 లక్షల పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉన్నాయి. వారి కోసం 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తున్నాం. మీ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ పెట్టి కరెంటు ఉత్పత్తి చేసి 200 యూనిట్లు వాడుకుని మిగిలింది ప్రభుత్వానికి ఇస్తే రూ.యూనిట్‌కు 2.09 పైసలు ఇస్తాం. దీనివల్ల మీ ఆదాయం పెరుగుతుంది. నెలకు మీరు 100 యూనిట్లు ఇస్తే రూ.210 రూపాయిలు మీ అకౌంట్‌లో పడతాయి. ఏడాదికి రూ.2500 నుంచి 3000 వేల వరకూ అదనపు ఆదాయం వస్తుంది. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇల్లు కట్టుకునేందుకు 50 వేలు అదనంగా డబ్బు ఇస్తాం. ఇందుకోసం రూ.780 కోట్లు ఖర్చవుతుంది. ఏ సమాజపు పురోగతి అయినా ఆ సమాజంలోని బలహీన వర్గాల అభివృద్ధిపై ఆధారపడుతుందని అంబేద్కర్ అన్నారు. ఒక ప్రముఖ వ్యక్తికి గొప్ప వ్యక్తికి వ్యత్యాసం ఏమంటే గొప్పవ్యక్తి సమాజసేవకుడిగా ఉండేందుకు సిద్ధపడతాడు. గొప్ప వ్యక్తి కావాలంటే పేదలకు అండగా నిలబడి వారిని పైకి తేవాలి. అప్పుడు మీరు గొప్ప వ్యక్తులవుతారు. నేను ఇచ్చిన మాట ప్రకారం పేదలకు అండగా నిలబడతాను. పేదలే దేవుళ్లు సమాజమే దేవాలయం అని చెప్పిన ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు మంచి స్థానాల్లో ఉన్నారు. 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ స్టేట్‌గా ఏపీ నిలుస్తుంది అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతి

గత ప్రభుత్వంలో పాలకులు అమరావతిని చంపేశారు. ఎడారి, స్మశానం అని ఎగతాళి చేశారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిపై విష ప్రచారం చేశారు. కులం, మతం, ప్రాంతాల వారీగా వైషమ్యాలు రగిల్చిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో అమరావతిని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం. అమరావతికి దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలు రాబోతున్నాయి. ఇప్పటికే ఎస్ఆర్ఎమ్, విట్ కొలువుదీరాయి. అన్ని కాలేజీలను తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

## కూటమి పాలనలో ప్రజలకు స్వేచ్ఛ

నేను నా ప్రజలకు ఆయుధం ఇవ్వలేదు. దానికి బదులుగా ఓటుహక్కు ఇచ్చాను. దాన్ని ఉపయోగించుకుని ధీరుడిగా అవుతారో, లేక దానిని అమ్ముకుని బానిసలుగా మారతారో వారి చేతుల్లో ఉందని అంబేద్కర్ అన్నారు. మొన్నటి ఎన్నికల్లో సరిగ్గా అదే జరిగింది. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు అందరూ ధీరులమని నిరూపించుకున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గత ప్రభుత్వంలో ఐదేళ్లు మాట్లాడాలంటేనే ప్రజలు భయపడ్డారు. నేను ఎప్పుడూ చూడని రాజకీయం ఆ ఐదేళ్లలో చూశాను. నాలాంటి వారు కూడా బయటకు రాలేని పరిస్థితి. కష్టాలన్నీ పోయాయి. మన పాలనలో స్వర్ణయుగం రానుంది. గత పాలనలో ప్రజలను సభలకు బలవంతంగా తీసుకొచ్చేవారు. ప్రజలు పారిపోతుంటే చుట్టూ కందకాలు తవ్వారు. పాలకులు హెలికాప్టర్‌లో వస్తుంటే కింద చెట్లు కూల్చేవారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే కాకుండా నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో జనసేన, బీజేపీతో కలిసి కూటమిగా ఎన్నికలకు వెళ్లాం. అద్వితీయమైన గెలుపును ప్రజలు అందించారు. 10 నెలల్లో ఊహించిన దానికంటే ఎక్కువే చేశాం. చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా సూపర్ సిక్స్ ద్వారా పేదలకు అండగా నిలబడ్డాం. దీపం 2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. ఓ వైపు సంక్షేమం -అభివృద్ధి, మరోవైపు సుపరిపాలన... ఇదే ఎన్డీఏ ప్రభుత్వ విధానమని గర్వంగా చెబుతున్నాను.

## కుల వివక్షపై పోరాడాం

పార్టీ ఆవిర్భావం నుంచి కుల వివక్షతపై తెలుగుదేశం యుద్ధం చేసింది. 694 జీవో ప్రకారం జిల్లా, డివిజన్, మండలస్థాయిలో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కార కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. అధికారులంతా వారానికోసారి గ్రామానికి వెళ్లేలా ఆదేశాలిచ్చాం. కుల వివక్ష చూపే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చాం. దేవాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో అంటరానితనం నిర్మూలనకు చర్యలు తీసుకున్నాం. ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టులు పెట్టాం. మొదటిసారిగా దళితుణ్ణి లోక్‌సభ స్పీకర్‌ని చేసిన ఘనత తెలుగుదేశానిదే. ఎస్సీ బిడ్డ బాలయోగి స్పీకర్‌గా బ్రహ్మాండంగా రాణించి దేశాన్ని మెప్పించారు. 1999లో దళిత మహిళ ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌ని చేసిన ఘనత కూడా తెలుగుదేశానికే దక్కింది. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ అధ్యక్షునిగా ఉన్నప్పుడే బిఆర్ అంబేద్కర్‌కి భారతరత్న వచ్చింది. ఎన్డీఏ ప్రభుత్వంలోనే అంబేద్కర్ ఫోటో పార్లమెంటులో పెట్టారు. నేను యునైటడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడు ఎస్సీ వర్గానికి చెందిన నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం. నాటి ప్రధాని వాజ్‌పేయి సహకారంతో అబ్దుల్ కలామ్‌ని రాష్ట్రపతిని చేయడంలోనూ టీడీపీ పాత్ర ఉన్నందుకు గర్వంగా ఉంది అన్నారు.

## అర్హులందరికీ సంక్షేమం

ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన నీరు, అర్హులకు ఉచిత కరెంటు, ఇండ్లపై సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాటు, ఇంటర్నెట్, మరుగుదొడ్ల నిర్మాణం, సొంతింటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఒకప్పుడు రోడ్లు సరిగా ఉండేవి కావు. టెలిఫోన్ సౌకర్యం సరిగా లేదు. ఒకప్పుడు చదువుకోవాలంటే స్కూళ్లు లేవు, ప్రభుత్వం, ప్రవేటు భాగస్వామ్యంలో అన్నీ వచ్చాయి. ఒకప్పుడు ప్రభుత్వ లైసెన్స్ వస్తేనే ఇండస్ట్రీ పెట్టాలి. ఇప్పుడు తెలివి ఉంటే చాలు ఇండస్ట్రీ పెట్టొచ్చు. ఆదాయంతో పాటు ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. దీన్ని అరికట్టాలి అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.





# బాధ్యతలేని మాటలవి!

- పీ-4 గురించి తెలియనివాళ్లే ఏదో మాట్లాడుతున్నారు
- మీ జీవితంలో ఒక్క కుటుంబాన్నైనా బాగు చేశారా?
- ఆర్థిక అసమానతలు లేకుండా చేయడమే నా జీవితాశయం
- తిరుమలలో గోవులు చనిపోయాయని అబద్ధాలు వల్లిస్తున్నారు
- దేవుళ్లపై దాడులు చేసిన వారికి ఇంత భక్తి ఎక్కడిది?
- కుట్రలను ప్రజలకు తెలిసేలా చేయకుంటే సమాజానికే నష్టం
- 'మార్గదర్శి-బంగారు కుటుంబం'లో సీఎం చంద్రబాబు పిలుపు
- పేదలను ఆదుకునేందుకు వచ్చిన మార్గదర్శులకు సన్మానం



తాడికొండ (చైతన్య రథం): 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమం గురించి తెలియని కొంతమంది మాత్రమే ఏదేదో మాట్లాడుతున్నారని, ఇలా మాట్లాడేవారు మీ జీవితంలో ఒక్క కుటుంబాన్నైనా బాగు చేశారా? అని సీఎం చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పాలకులు అధికారంలో ఉన్నన్నాళ్లూ మంచి పనులు చేయకపోగా, రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. రాజకీయమంటే అబద్ధాలు చెప్పడమా? అని నిలదీశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజావేదిక సభలో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలకు ఎంపికైన వారి సమస్యలు విన్నారు. కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శులను సన్మానించారు. పొన్నెకల్లులో ప్రజల ఆదాయం పెరిగేందుకు కార్యాచరణ రూపొందిస్తామని, ఈ గ్రామంలో 369 పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు 11మంది ముందుకు వచ్చారని వివరించారు.

### దేవుళ్లపై దాడులు చేసి నీతులు మాట్లాడుతున్నారు

తిరుమల గోశాలలో ఆవులు చనిపోయాయని అబద్ధాలు చెప్తున్నారు. దేవుళ్లపై దాడులు చేసిన మీకు వెంకటేశ్వరస్వామిపై ఇంత భక్తి ఎక్కడినుంచి వచ్చింది? తిరుమలకు వెళ్లినప్పుడు సాంప్రదాయాలు పాటించని మీరు దేవుళ్లగురించి మాట్లాడటమా? గతంలోనూ అంతే... అసలు పింక్ డైమండ్ లేకపోయినా మా ఇంట్లో ఉందని చెప్పి ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. నేను రూ.100 కోట్లకు పరువునష్టం దావా వేస్తే అధికారంలోకి వచ్చాక అసలు పింక్ డైమండ్ లేదని కోర్టులో కేసు వెనక్కి తీసుకున్నారు. బాబాయిని గొడ్డలితో వేసేసి గుండెపోటు అని చెప్పి, తర్వాత నేను చంపించినట్టు ప్రచారం చేసి ఓట్లు వేయించుకున్నారు. ఈ హత్య గురించి ప్రశ్నించిన చెల్లి, అడిగిన వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. వివేకా హత్యలో సాక్ష్యాలు తారుమారు చేయడంతోపాటు సాక్షులను చంపేస్తున్నారు. ఇప్పటికే ఆరుగురు సాక్ష్యులు చనిపోయారు. నేను కూడా గొడ్డలిపోటును గుండెపోటుగా నమ్మి ఒకసారి మోసపోయా.? ఆరోజే ఆలోచించి నిందితులను అరెస్టు చేసి ఉంటే ఏమయ్యేదో ఆలోచించుకోండి. మాటలు చెప్పడం సులభమైన పని... మంచి పనులకు నలుగురిని ఒప్పించడం, పేద ప్రజలకు దారి చూపించడం చరిత్ర సృష్టించడమే' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### అసమానతలు రూపుమాపడం నా జీవితాశయం

2004ముందు జన్మభూమి కార్యక్రమాన్ని గ్రామాల అభివృద్ధికోసం తీసుకొచ్చాను. అప్పట్లో అక్కినేని నాగేశ్వరరావు, దాసరి నారాయణరావు జన్మభూమి పిలుస్తోందని ఒక పాట కూడా రాశారు. జన్మభూమి పిలుపునందుకుని ఎంతో మంది ఎన్ఆర్ఐలు గ్రామాలకు వచ్చి స్కూల్ బిల్డింగుల నిర్మాణాలు చేపట్టారు. పేదరికం తగ్గించి, ఆర్థిక అసమానతలు లేకుండా చేయాలని నా జీవిత ఆశయంగా పెట్టుకున్నా. ఈ సంకల్పాన్ని సాధించి తీరుతా. నా ఆలోచన ముందు అర్థంకాదు... అర్థం చేసుకుంటే భవిష్యత్ బంగారమవుతుంది. 2004, 2019లో టీడీపీ గెలిచివుంటే మనం ఎక్కడికో వెళ్లేవాళ్లం. కానీ నాడు ప్రజలు పొరపాటు చేశారు. అవతలి వ్యక్తులు చేసే కుట్రలు, కుతంత్రాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. లేదంటే సమాజానికి నష్టం జరుగుతుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.



## మీకు అండగా మేమున్నాం

### సీఎం సమక్షంలోనే భరోసానిచ్చిన మార్గదర్శులు

### బంగారు కుటుంబం లబ్ధిదారుల్లో ఆనందం

### పీ-4ను ఉద్యమంలా తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో అంబేద్కర్ జయంతి వేడుకలకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక సభలో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలకు ఎంపికైన వారి సమస్యలు విన్నారు. మార్గదర్శిలను ప్రోత్సహించి బంగారు కుటుంబం లబ్ధిదారుల బాధ్యతలు వాళ్ల చేతుల్లో పెట్టారు. పేదరిక నిర్మూలనకు నడుంగట్టిన సీఎం చంద్రబాబు... పీ-4 కార్యక్రమాన్ని ఓ ఉద్యమంలా ముందుకు తీసుకెళు_న్నారు. సోమవారంనాటి ప్రజావేదిక కార్యక్రమంలో -బంగారు కుటుంబానికి ఎంపికైన లబ్ధిదారు సరిగల నీలిమ మాట్లాడుతూ.. 'నా భర్త చనిపోవడంతో ప్రస్తుతం పుట్టింట్లోనే ఉంటున్నాను. సొంతిల్లు లేదు, స్థలం లేదు. మా నాన్న విద్యుత్ పని చేస్తూ మమ్మల్ని పోషిస్తున్నారు. ఇద్దరు బిడ్డలున్నారు. నెలకు రూ.8 వేలకు కిరాణా షాపులో పని చేస్తున్నాను. పదవ తరగతి వరకు చదువుకున్నాను' అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఔదార్యాన్ని చూపిస్తూ 'సీఎం సహాయ నిధి ద్వారా సాయం అందించి నీలిమ కుమారుడు చెవిని బాగు చేయిస్తా'నని హామీ ఇచ్చారు. మరో లబ్ధిదారు గొడవర్తి స్వప్న మాట్లాడుతూ 'నాకు ఇద్దరు పిల్లలు. నాకు మా మామయ్య కట్టించిన ఇంట్లోనే నాలుగు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. నేను డిగ్రీ వరకూ చదువుకున్నాను. మాకు ఆస్తులు, పొలాలేమీ లేవు. నాకు ఉద్యోగం ఇవ్వాలని కోరుకుంటున్నాను. నా భర్త సెంట్రింగ్ వర్క్ చేస్తున్నారు. నెలలో కొన్ని రోజులు మాత్రమే పని ఉంటోంది. నా భర్తకు సెంట్రింగ్ సామాగ్రిని సమకూర్చాలని కోరుతున్నా' అన్నారు.


ప్రజావేదిక సభలో మార్గదర్శి, పీఐ డేటా సెంటర్ అధినేత ముప్పనేని కళ్యాణ్ మాట్లాడుతూ '20 ఏళ్లు అమెరికాలో పని చేసి స్థిరపడ్డాను. భారతదేశానికి వచ్చి ఏదోకటి చేయాలనుకున్న సమయంలో చంద్రబాబును 2014 అక్టోబర్‌లో కలిశాను. డేటా సెంటర్ పెడతానని చెప్తే ప్రోత్సహించారు. ప్రపంచంలోనే మంచి డేటా సెంటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేసి వేలమందికి ఉద్యోగాలు ఇచ్చాం. మా కంపెనీలో ఉద్యోగాలు చేశాక మంచి కంపెనీలకు వెళ్లి పెద్ద జీతాలు తీసుకుంటున్నారు. సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన ఐటీ విప్లవంతో లక్షలమంది ఉద్యోగాలు చేస్తున్నారు. వీరంతా పీ-4లో పాలుపంచుకోవాలి. స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనకు పీ-4 ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. పీ-4 కేస్ స్టడీగా మిగులుతుంది. పొన్నెకల్లు గ్రామంలో 100 కుటుంబాలను దత్తత తీసుకుంటాను. స్వప్నను మా సంస్థలోకి తీసుకుని నైపుణ్యం పెంచి క్లౌడ్ ఇంజినీర్ చేసే బాధ్యత నేను తీసుకుంటాను' అని ప్రకటించారు. మరో మార్గదర్శి, శ్రీలతా పరమేశ్వరి స్పిన్నింగ్ మిల్ అధినేత సూర్యప్రకాశ్‌రావు మాట్లాడుతూ.. 'మీ స్ఫూర్తితో స్పిన్నింగ్ మిల్ పరిశ్రమను స్థాపించాం. మీ ప్రభుత్వంలో పరిశ్రమలకు సబ్సిడీలు రావడంతో అభివృద్ధి చేసుకున్నాం. ప్రస్తుతం ఐదు వందల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. టీటీడీ, ఇస్కాన్, పలు సేవా సంస్థలకు విరాళాలు అందిస్తున్నాం. సరిగల నీలిమకు ఉద్యోగమిస్తాం. ట్రైనింగ్ ఇచ్చి ఇల్లు, భోజనం వసతి కల్పించి మంచి జీతం ఇస్తాం. ఆమె ఇద్దరి పిల్లల చదవు బాధ్యతను తీసుకుని ప్రయోజకులయ్యే దాకా చూసుకుంటాం. పొన్నెకల్లులో 50 పేద కుటుంబాలను పైకి తీసుకొచ్చేలా చొరవ తీసుకుంటా'మని ప్రకటించారు. కెకె స్పింటెక్స్ అధినేత ప్రసాద్ మాట్లాడుతూ.. 'సీఎం చంద్రబాబు స్ఫూర్తి చూస్తే మాలాంటి వారికి ఆనందంగా ఉంది. సీఎం పిలుపునిచ్చిన పీ-4 కార్యక్రమంలో భాగంగా నైపుణ్యంపెంచి 10 కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా'మని ప్రకటించారు. మరో మార్గదర్శి, సుదర్శిని ఐ హాస్పిటల్ అధినేత రాజేష్ మాట్లాడుతూ.. 'పేద కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మార్గదర్శులు ఇచ్చిన చేయూతను అందిపుచ్చుకుని పైకి రావాలి. ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చేసేందుకు మేం ముందుకు వస్తాం. మా డాక్టర్స్ అందరం గుంటూరు బ్రాంచ్ తరపున 50 కుటుంబాలను దత్తత తీసుకుంటాం' అని ప్రకటించారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకొచ్చిన మార్గదర్శిలను సీఎం చంద్రబాబు సన్మానించారు.






చైతన్యరథం













### ముఖ్యమంత్రి..

## మా ఇంటి కొచ్చారు

### దళిత కుటుంబంలో వెల్లివిరిసిన ఆనందం

అమరావతి (చైతన్య రథం): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ దళిత కుటుంబంలో ఊహించని సంతోషాన్ని నింపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా పొన్నెకల్లులో సోమవారం సీఎం పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రవీణ్ అనే యువకుడి ఇంటికి చంద్రబాబు వెళ్లారు. అతడి కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. వారి బాగోగులు, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ప్రవీణ్ నడుపుతున్న మెకానిక్ షెడ్డును సీఎం సందర్శించారు. అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని అతడి కుటుంబానికి భరోసా ఇచ్చారు. సీఎం చంద్రబాబు అనూహ్య పర్యటనతో ఎస్సీ కాలనీలో కోలాహలం కనిపించింది. దళిత కుటుంబాలు సీఎం చంద్రబాబును కలుసుకుని ఆనందం వ్యక్తం చేశాయి.

# చంద్రబాబు సాయంతో ఈ స్థాయికి ఎదిగాం

- గర్వంగా చెప్పుకున్న సర్ణలత, అనిల్
- విద్యార్థులతో వర్చువల్‌గా మాట్లాడిన చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించి నేడు మంచి ఉద్యోగం చేస్తున్న వారితో ప్రజావేదిక నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు.

### జీవితంలో మర్చిపోలేను: స్వర్ణలత




అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా నాకు ఆర్థిక సాయం చేసి నేను ఇంతటి ఉన్నతస్థానంలో ఉండేలా సహకరించిన సీఎం చంద్రబాబుకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు ఆస్ట్రేలియాలో నెట్‌వర్క్ ఇంజనీర్‌గా వర్క్ చేస్తున్న కొరివి రత్నలత. 'మాది గుంటూరు జిల్లా వేములూరుపాడు గ్రామం. దిగువ మధ్య తరగతి కుటుంబం. 2014లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చేశాను. విదేశీ విద్యా పథకం గురించి తెలుసుకుని నా తండ్రి అప్లయ్ చేయమన్నారు. నాకు పథకం కింద రూ.10 లక్షల ఆర్థిక సాయం అందింది. విదేశీ విద్యతో నా జీవితం మారిపోయింది. సార్ ... మీరు చేసిన సాయం జీవితంలో మర్చిపోలేను. యువతకు మీరు ఆదర్శం' అని ముఖ్యమంత్రి చంద్రబాబుతో వర్చ్యువల్‌గా మాట్లాడారు.

### బావోద్వేగంతో కంటనీరు పెట్టుకున్న తండ్రి

ప్రజావేదిక నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు తన కుమార్తె రత్నలతతో మాట్లాడినపుడు -ఆమె తండ్రి బావోద్వేగానికి గురయ్యారు. 'నా బిడ్డ ఉన్నతికి కారణమైన సీఎం చంద్రబాబుకి జీవితాంతం రుణపడి ఉంటానంటూ రత్నలత తండ్రి కంటనీరు పెట్టుకున్నారు. చంద్రబాబు చేసిన సాయం ఎప్పటికీ మర్చిపోలేమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మారుమూల గ్రామంలో పుట్టిన ఆడబిడ్డ ఆస్ట్రేలియాలో పైచదువులు చదివి ఇంజినీర్ అయినందుకు గర్వపడుతున్నాను. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని యువత మరింత పైకి రావాలి' అని ప్రజావేదిక నుంచి పిలుపునిచ్చారు.

### సొంతూళ్లో పేదలకు సాయం చేస్తా: అనిల్



కెనడాలో ఇంజనీర్‌గా స్థిరపడిన అనిల్ మాట్లాడుతూ.. 'మాది గుంటూరు జిల్లా తెనాలి. తెలుగు మీడియంలో చదివాను. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా కెనడాలో మాస్టర్స్ చదివే అవకాశం వచ్చింది. మాది వ్యవసాయ కుటుంబం. నా తల్లిదండ్రులు చదువుకోలేదు. మా అమ్మమ్మ రోడ్లు ఊడ్చి నన్ను చదివించింది. నాకు పథకం కింద రూ.10 లక్షల ఆర్థిక సాయం అందింది. నేనిప్పుడు ఏడాదికి రూ.60 లక్షలు సంపాదిస్తున్నానంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబే కారణమని గర్వంగా చెబుతున్నాను' అన్నారు.

సీఎం చంద్రబాబు ఆనందం వ్యక్తం చేస్తూ.. 'మేము రూ.10 లక్షలు సాయం చేస్తే ఇప్పుడు అనిల్ రూ.60లక్షలు సంపాదిస్తున్నాడు.భవిష్యత్‌లో రూ.కోటి సంపాదించాలని కోరుకుంటున్నాను. చాలా ఆనందంగా ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరిన వారిని చూస్తే గర్వంగా అనిపిస్తుంది. అనిల్, రత్నలతలాంటి వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలి.బాగాచదువుకుంటే జీవితంలో మంచిగా స్థిరపడొచ్చు. ఇష్టపడి చదువుకుంటే కష్టం కూడా ఇష్టమవుతుంది. అప్పుడు మీ లక్ష్యం తేలిగ్గా చేరుకోవచ్చు. అంబేద్కర్ జయంతి రోజున మీరు పీ-4 కార్యక్రమం కింద ఒకటి లేదా రెండు కుటుంబాలను అనిల్, రత్నలత దత్తత తీసుకోవాలని సూచించారు. కర్మభూమిలో పనిచేయండి. జన్మభూమిని మర్చిపోవద్దు అని సీఎం చెప్పారు. ముఖ్యమంత్రి సూచనతో సొంతూరిలో పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అనిల్, రత్నలత ముందుకొచ్చారు.



గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లు గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన నవీన్ ఇంటికివెళ్లి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. బైక్ మెకానిక్ ప్రవీణ్ షాపును పరిశీలించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రూ.102.07 కోట్లతో నిర్మించతలపెట్టిన సాంఘిక సంక్షేమ వసతి భవనాలకు శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం గత టీడీపీ ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకానికి ఎంపికై విదేశాల్లో చదువుకుని స్థిరపడిన రత్నలత, అనిల్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.























తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో బడ్డీకొట్టు నిర్వాహకురాలు బుర్రా చిన్నమ్మాయితో ముచ్చటిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

చైతన్యరథం

# ప్రజలు, కార్యకర్తల ఆమోదంతోనే

# సీట్లు, పదవులు





- నాయకులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి
- పథకాల అమల్లో వివక్ష ఉండకూడదు...
- అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు
- తప్పుచేసిన వారిని తప్పకుండా శిక్షిస్తాం...
- కార్యకర్తలెవరూ తొందరపడి గీత దాటొద్దు
- కార్యకర్తల సమీక్షలో పార్టీ అధినేత చంద్రబాబు

తాడికొండ/ పొన్నెకల్లు (చైతన్య రథం): ప్రజలు, కార్యకర్తల ఆమోదం ఉంటేనే ఏ నాయకుడికైనా సీట్లు, పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లు గ్రామంలో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి, వారికి దిశానిర్దేశం చేశారు. రానున్న కాలంలో అధికారాన్ని నిలబెట్టేందుకు కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటే పార్టీలో విశిష్ట గుర్తింపు ఉంటుందని సూచించారు. కార్యకర్తలకు దూరంగా ఉండే ఎలాంటి నాయకుడినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

## వైసీపీ ఫేక్ పార్టీ

వైసీపీ ఓ ఫేక్ పార్టీ. వివేకానందరెడ్డిని హత్య చేసి నాపైకి నెట్టారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో చనిపోతే ప్రభుత్వంపై బురదజల్లారు. చల్లిన బురద కడుక్కుంటామంటే కుదరదు. తప్పుడు ప్రచారం చేస్తే తాటతీస్తాం. సొంత పేపర్, ఛానల్ ఉందికదా అని ఏదిపడితే అది రాస్తాం, ప్రసారం చేస్తామంటే చూస్తూ ఊరుకోం. బూతు రాజకీయాలకు స్వస్తి చెప్పడానికి శ్రీకారం చుట్టాం. తప్పుచేసిన వారిని తప్పకుండా శిక్షిస్తాం. కార్యకర్తలెవరూ తొందరపడవద్దు. లిక్కర్, ఇసుక విధానంలో పారదర్శకంగా ఉండాల్సిందే. ఇందులో ఎలాంటి మొహమాటం ఉండదు. కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతం విషయంలో రాజీపడొద్దు' అని సూచించారు.

## సుస్థిర ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

తాడికొండ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులను కలుసుకోవడం ఆనందంగా ఉంది. కార్యకర్తలను చూస్తే నాకు జోష్ వస్తుంది. టీడీపీని ఓడించే శక్తి ఎవరికీ లేదని నియోజకవర్గ కార్యకర్తలు రుజువు చేశారు. సుదీర్ఘకాలం ప్రభుత్వం కొనసాగితే మనం చేపట్టే పనులు నిరాటంకంగా ముందుకెళ్లి రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. గుజరాత్ రాష్ట్రంలో బీజేపీ 5సార్లు వరుసగా గెలిచింది. మనం కూడా ఆ స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగించాలి. 2019లో గెలిచి ఉంటే రాజధాని పూర్తయ్యేది. ప్రభుత్వం నిలకడగా ఉండకపోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిని ప్రజలు నష్టపోయారు. నేను కార్యకర్తలకు దగ్గరగా ఉంటా. మీ ప్రాంతాల్లో మీతోనే పనిచేయిస్తా. నేను తీసుకునే ప్రతి నిర్ణయం రాష్ట్రాన్ని నిలబెట్టడం, ప్రజల ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండడం కోసమే.' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## కార్యకర్తలకు అండగా నిలబడడం మన బాధ్యత

టీడీపీ కార్యకర్తలు 2019-24 మధ్య ప్రాణాలను ఫణంగాపెట్టి నిలబడ్డారు. వాళ్ల అంకితభావాన్ని మనం గౌరవించాలి. వారి కుటుంబాలకు అండగా నిలవాలి. వైసీపీ కార్యకర్తలు, నాయకులు మన కార్యకర్తల మెడపై కత్తిపెట్టి జై జగన్ అనాలని కోరినా... జై చంద్రబాబు అని ప్రాణాలిచ్చారే తప్ప ఎక్కడా తలవంచని ధైర్యం కార్యకర్తలది. మొన్నటి వరకు తాడికొండ నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతంగా ఉండేది. కానీ నేడు తాడికొండ నియోజకవర్గం వేరొకస్థాయిలో నిలబడుతుంది. 45 రోజుల్లో 1.05కోట్ల సభ్యత్వాలు చేసి రికార్డు సృష్టించాం. బూత్, యూనిట్, క్లస్టర్ అనే మెకానిజాన్ని ఏర్పాటు చేసుకుని పార్టీ నాయకులు, కార్యకర్తల పనితీరును పర్యవేక్షిస్తున్నాం. గతంలో పార్టీ ఇచ్చిన కార్యక్రమాలన్నింటినీ పరిశీలించి కార్యకర్తలకు ర్యాంకులు ఇచ్చాం. పార్టీ నాయకులు, కార్యకర్తలు నైపుణ్యం పెంచుకోవాలి. పార్టీలో మహిళలను మరింత గౌరవించడంతో పాటు కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యం పెంచాలి. ప్రజల ఆమోదమే ఒక నాయకుడు పోటీ చేయాలా? లేదా? అనేదానికి ప్రామాణికం. కెఎస్ఎస్ (కుటుంబ సాధికార సారథి), బూత్, క్లస్టర్, యూనిట్ విభాగాల్లో మహిళలు, మగవారికి సమాన అవకాశాలు ఇస్తున్నాం. టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నుముక అని పార్టీ అధినాయకుడు చంద్రబాబు పేర్కొన్నారు.

## కష్టపడేవారికే పదవులు

సమర్థవంతమైన నాయకత్వముంటే నియోజకవర్గంలో పార్టీకి తిరుగు ఉండదు. నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి. కుప్పంలో కూడా నేనుండే బూత్‌లో 20 కుటుంబాలు ఓట్లు వేసేలా చూడాల్సిన బాధ్యతను నేను తీసుకుంటున్నా. ఎమ్మెల్యేలు, నాయకులు కూడా ఇదే తీరును అమలు చేయాలి. ఏ నాయకుడైనా తమ సొంత బూత్ స్థాయిలో పనిచేయాలి... అప్పుడే క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుస్తుంది. నాయకులను కార్యకర్తలు ప్రజలు ఒప్పుకోకపోతే నా దగ్గరకు రానిచ్చే పరిస్థితి కూడా ఉండదు. పథకాల అమలులో వివక్ష ఉండదు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేస్తాం. ప్రమాదంలో చనిపోయిన కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల బీమా ఇచ్చే ఏకైక పార్టీ మనదే. 43 ఏళ్లుగా ఎత్తిన జెండాను దించకుండా నిలబడు తున్న కార్యకర్తలను అన్ని విధాలా ముందుకు తీసు కెళ్లడం కుటుంబ పెద్దగా నా బాధ్యత. రాజధానిలో తెలుగుదేశం జెండా శాశ్వతంగా ఎగరాలి. వచ్చే నెల నుంచే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా పథకాలు అమలు చేస్తామని చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.



# ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల..
# అసమాన ప్రతిభ

- ప్రైవేటు కాలేజీలకు దీటుగా మార్కుల సాధన
- ఇంటర్‌లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులు
- నేడు సన్మానించనున్న మంత్రి లోకేష్
- అవార్డులు అందుకోనున్న 52 మంది ఇంటర్, ఒకేషనల్ విద్యార్థులు

అమరావతి (చైతన్యరథం): ప్రైవేటు ఇంటర్మీడియట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ జూనియర్, ఒకేషనల్ కాలేజీల్లో విద్యను అభ్యసించి అసమాన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సన్మానించనున్నారు. ఈ నెల 15వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2 గం.లకు ఉండవల్లి నివాసంలో జరగనున్న సన్మాన కార్యక్రమంలో ఇంటర్మీడియట్, ఒకేషనల్ కోర్సుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేష్ చేతుల మీదుగా అవార్డులు అందజేయనున్నారు. వారితో కలిసి మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించనున్నారు.

### 52 మంది విద్యార్థులకు సన్మానం

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రైవేటు కాలేజీల మాదిరిగా అభినందించి, ప్రోత్సహిస్తామని విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ఒకేషనల్ కాలేజీల్లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి లోకేష్ సన్మానించను న్నారు. విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), ఏపీఆర్ జేసీ, ఆదర్శ పాఠశాలలు, హైస్కూల్ ప్లస్‌ల్లో ఎంపీసీ, బైపీపీ, సీఈసీ, హెచ్ఈసీ, ఎమ్ఈసీ గ్రూప్‌ల్లో అత్యధిక మార్కులు సాధించిన 28 మంది విద్యార్థులతో పాటు ప్రభుత్వ వృత్తి విద్యా కాలేజీల్లో వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 24 మంది విద్యార్థులు కలిపి టాప్ మార్కులు సాధించిన మొత్తం 52 మంది విద్యార్థులను మంత్రి లోకేష్ అభినందించనున్నారు. వీరిలో 6గురు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారు.

అత్యుత్తమ మార్కులు పొందిన 52 మందిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు 29 మంది ఉండగా, కేజీబీవీలకు చెందిన విద్యార్థులు 7గురు, ఏపీఆర్ జేసీకి చెందిన వారు 7గురు, ఆదర్శ పాఠశాలలకు చెందిన వారు 6గురు, హైస్కూల్ ప్లస్‌ల్లో చదివి టాప్ మార్కులు సాధించిన విద్యార్థులు ముగ్గురు ఉన్నారు.



### రికార్డు స్థాయిలో ఉత్తీర్ణతా శాతం పెరుగుదల

ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలను తీర్చిదిద్దుతామని మంత్రి నారా లోకేష్ ఇప్పటికే స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంటర్ విద్యలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారు. ఫలితంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు వచ్చింది. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం. గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరిగింది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో అత్యధికంగా 69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో గత పదేళ్లతో పోలిస్తే రెండో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. అత్యధికంగా 47 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

### వృత్తి విద్య బలోపేతానికి చర్యలు

ఇంటర్మీడియట్ ఒకేషనల్‌లోనూ గత పదేళ్లతో పోలిస్తే రికార్డు స్థాయిలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ మొదటి ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 64శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ రెండో ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 82శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్‌తోనే విద్యార్థులకు ఉపాధి కల్పించేందుకు వృత్తివిద్యను బలోపేతం చేశారు.

### ఇంటర్‌లో సంస్కరణలతో మెరుగైన ఫలితాలు

విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంటర్ విద్య బలోపేతానికి చర్యలు తీసుకున్నారు. ఇంటర్ విద్యార్థులకు వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీని కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. ఐదేళ్ల తర్వాత 2024 ఏడాదిలో 217 మంది ప్రిన్సిపాల్స్ కు ప్రమోషన్లు ఇచ్చింది. 2024 ఏడాది అక్టోబర్ నుంచి సెంట్రలైజ్డ్ అసెస్‌మెంట్ ప్రారంభించారు. అంతర్గత పరీక్షల్లో విద్యార్థుల ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయుల పనితీరును సమీక్షిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనివేళల్లో మార్పు చేశారు. వెనుకబడిన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. కేర్ టేకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆయా సంస్కరణల ఫలితంగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది.

## అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని ఆవిష్కరిద్దాం: సీఎం



అమరావతి (చైతన్య రథం): ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను ఆయన జయంతి సందర్భంగా స్మరించుకుందామని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, స్వాతంత్ర్యోద్యమ వీరుడిగా దేశానికి ఆ మహానుభావుడు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. దళితాభ్యుదయాని కి అందరం పునరంకితమవుదామని.. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఆ పోస్టులో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అంబేద్కర్ మార్గం ఎప్పటికీ ఆదర్శనీయం

**- మంత్రి లోకేష్ నివాళి**


అమరావతి (చైతన్యరథం): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌జయంతి సందర్భంగా ఆ మహనీయునికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘననివాళులు అర్పించారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శ ప్రాయమైనదిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణ తంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘం అని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.



ఉండవల్లి నివాసంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మంత్రి లోకేష్ మంత్రి లోకేష్ నివాళులర్పించారు.

## ఆ సాయం.. సంతృప్తినిచ్చింది

### ఎక్స్ పోస్టులో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): పేదరిక నిర్మూలన దిశగా మనం చేస్తున్న ప్రయాణంలో ఈరోజు నా కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించా' అని చంద్రబాబు ప్రజలకు స్పష్టం చేశారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు పెడుతూ.. 'నేడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లు గ్రామంలోని పేద కుటుంబాలను కలిసి మాట్లాడాను. పేదరిక నిర్మూలన కోసం నేను చేయాల్సిన కర్తవ్యాన్ని నిర్వర్తించాను. ఒకే కుటుంబానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడైన నవీన్ (40), మెకానిక్ షాపు నిర్వహించే ప్రవీణ్ (37), కార్పెంటర్ పని చేసే అశోక్ (35)లను కలిశాను. వారికి పక్కా ఇల్లు నిర్మించడమే కాకుండా అధునాతన పరికరాలు సమకూర్చడం నాకు సంతృప్తి కలిగించింది. అదేవిధంగా టీ దుకాణం నిర్వహిస్తున్న బుర్రా చిన్నమ్మాయి (58) కుటుంబానికి అండగా నిలబడతాం. చిన్న షాపు స్థానంలో శాశ్వత ఏర్పాట్లు చేసి ఆర్థికంగా స్థిరపడేలా చేస్తాం' అని చంద్రబాబు ఆ పోస్టులో పేర్కొన్నారు.

చైతన్యరథం

# అంబేద్కర్ అందించిన అతిపెద్ద ఆస్తి భారత రాజ్యాంగం

- అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి గొట్టిపాటి
- ఏడాది లోపు అద్దంకిలో లైబ్రరీ ఏర్పాటుకు హామీ



అద్దంకి (చైతన్యరథం): భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్.. భారతీయులకు అందించిన అతిపెద్ద ఆస్తి రాజ్యాంగమే అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సోమవారం నాడు అద్దంకిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. నియోజకవర్గంలోని నంబూరువారిపాలెంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్... సమాజంలో ఉన్న అసమానతలను తొలగించే శక్తి కేవలం ఒక్క చదువుకు మాత్రమే ఉందన్నారు. దీనిని గుర్తించిన డా. బీఆర్ అంబేద్కర్ లండన్ యూనివర్సిటీల్లో పెద్ద చదువులు చదివి దేశం గర్వించే స్థాయికి ఎదిగారన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన అంబేద్కర్ ఎంతో కృషి చేశారని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే భారతదేశం బలమైన ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందని పేర్కొన్నారు. అంబేద్కర్ చదువుకు పెద్దపీట వేసినట్లు తెలిపిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్... వచ్చే ఏడాది కల్లా అద్దంకి నియోజకవర్గంలో అంబేద్కర్ పేరిట లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నేడు ఎన్నో దేశాల వారికి మార్గదర్శిగా ఉందని మంత్రి గొట్టిపాటి వివరించారు. దేశం గర్వించదగ్గ నాయకుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకరిని మంత్రి గొట్టిపాటి తెలిపారు. జాతీయ నాయకుడైన డా. బీఆర్ అంబేద్కర్‌ను ఏ కులానికో, మతానికో ఆపాదించడం సరికాదన్నారు. ఆయన మార్గాన్ని ప్రతీ ఒక్కరూ అనుసరించి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు.

# ఏపీలో క్రీడల ఖ్యాతిని పెంచాలి



- కబడ్డీ బలోపేతానికి అసోసియేషన్ కృషి అవసరం
- క్రీడల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- క్రీడాకారుల భవిష్యత్తే ముఖ్యం
- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు స్పష్టీకరణ

విజయవాడ (చైతన్యరథం): ఏపీలో క్రీడల ఖ్యాతిని పెంచేందుకు క్రీడాసంఘాలు కృషి చేయాలని, రాష్ట్రంలో అత్యంత ఆదరణ కలిగిన కబడ్డీని బలోపేతం చేసేందుకు ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు మరింత చొరవ చూపించాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు సూచించారు. విజయవాడలోని శాప్ కార్యాలయ కాన్ఫరెన్స్‌లో హాలులో ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్ సభ్యులతో సోమవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ కబడ్డీకి పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ నేడు పూర్తిగా వెనుకపడిందన్నారు. కబడ్డీకి పూర్వవైభవం తీసుకురావాలంటే మండలస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి కమిటీలు మరింత సమర్థవంతంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. అసోసియేషన్ సభ్యులు రాజకీయరంగులు పులుపుముకోవడంతో క్రీడాకారుల భవిష్యత్తు అంధకారమవుతుందని వెల్లడించారు.

## సీఎం స్పష్టమైన ఆదేశాలు..

క్రీడల్లో రాజకీయ ప్రమేయం తగదని, సీఎం నారా చంద్రబాబునాయుడు దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. అసోసియేషన్లు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని, కాదని క్రీడాకారుల భవిష్యత్తుతో చెలగాటమాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టంగా చెప్పారన్నారు. దీనికి సంబంధించి త్వరలోనే ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నట్లు వివరించారు. అసోసియేషన్ సభ్యులు సమన్వయంతోపాటు సంయమనం పాటించి కబడ్డీని బలోపేతం చేయాలన్నారు.

కబడ్డీ క్రీడాభివృద్ధిలో పలు జిల్లాలు వెనుకంజలో ఉన్నాయని, నిర్దిష్టమైన ప్రణాళికలు, కార్యాచరణతో కబడ్డీని బలోపేతం చేయాలన్నారు. హోదా కోసం మాత్రమే అసోసియేషన్ పదవులు తీసుకోకుండా క్రీడాకారుల భవిష్యత్తు కోసం పనిచేయాలని కోరారు. కేవలం అసోసియేషన్ నిర్లక్ష్యం కారణంగానే ఆర్థికప్రోత్సాహకాలు సమకూరే అవకాశం ఉన్నప్పటికీ మన రాష్ట్రంలో కబడ్డీ వెనుకంజలో ఉందన్నారు.

## పెద్దఎత్తున క్రీడాపోటీలు నిర్వహించాలి..

ఏపీలోని అన్ని జిల్లాల్లోనూ కబడ్డీ క్రీడాపోటీలను సమర్థవంతంగా పెద్దఎత్తున నిర్వహించాలని సూచించారు. పీ-3, పీ-4 విధానాల్లో సీఎస్ఆర్ నిధులను సమకూర్చేందుకు అసోసియేషన్ చొరవ చూపాలన్నారు.

అన్ని జిల్లాల్లోనూ అత్యుత్తమ కబడ్డీ క్రీడాసదుపాయాలను కల్పించడంపై దృష్టి సారించాలన్నారు. అన్ని జిల్లాల్లో జరిగే టోర్నమెంట్లకు డీఎస్ఏల ద్వారా క్రీడాసామగ్రిని కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. తదుపరి వార్షిక సంవత్సరంలో అన్ని డీఎస్ఏలకు యూనిఫాంలతోపాటు క్రీడాసామగ్రిని పంపిణీ చేసేందుకు శాప్ చర్యలు చేపట్టిందన్నారు.

## క్రీడాయాప్‌పై విస్తృతంగా ప్రచారం చేయాలి..

ఏపీలో స్కూల్ స్థాయి నుంచి అంతర్జాతీయస్థాయిలో రాణించే ప్రతీ క్రీడాకారుడి వివరాలను క్రీడాయాప్‌లో నమోదు చేయాలన్నారు. క్రీడాయాప్‌పై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. డిజిలాకర్ సిస్టమ్‌లో క్రీడాకారులకు సంబంధించిన వివరాలు, సర్టిఫికెట్లు నిక్షిప్తమవ్వాలని అసోసియేషన్ సభ్యులను ఆదేశించారు. నకిలీ సర్టిఫికెట్ల జారీకి అడ్డుకట్ట వేసేందుకే డిజిలాకర్ సిస్టమ్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చామన్నారు. ఒక గేమ్‌కు ఒక అసోసియేషన్ మాత్రమే ఉండాలని, ముఖ్యంగా రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు కేవలం ఏపీకి మాత్రమే ప్రాతినిధ్యం వహించాలన్నారు. రాష్ట్ర గౌరవాన్ని పెంచే క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ఆర్థిక ప్రోత్సాహకాలు, ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. కబడ్డీ క్రీడను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయకపోవడం వల్లే వెనుకంజలో ఉందని, సోషల్ మీడియాను వినియోగించుకుని కబడ్డీ ఖ్యాతిని, విలువను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ ఏవో ఆర్.వెంకటరమణ నాయక్, ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# జర్మనీలో చంద్రబాబు డైమండ్ జూబ్లీ వేడుకలు

- హాంబర్గ్‌లో కేకు కోసిన తెలుగు తమ్ముళ్లు
- 20 వరకు వివిధ నగరాల్లో కార్యక్రమాల నిర్వహణ

హాంబర్గ్ (చైతన్యరథం): జర్మనీలోని హాంబర్గ్ నగరంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎన్ఆర్ఐ టీడీపీ - జర్మనీ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు వివిధ నగరాల్లో ఈ వేడుకలు నిర్వహించనున్నట్టు ఎన్ఆర్ఐ టీడీపీ ప్రతినిధులు తెలిపారు. హాంబర్గ్‌లో ఈ నెల 13న జరిగిన కార్యక్రమానికి డాక్టర్ శివశంకర్ లింగం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా గుంటూరు మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన, మా తెలుగు తల్లి గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం నేతలు కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్‌లకు సీఎం చంద్రబాబు చేసిన సేవల్ని పలువురు వక్తలు కొనియాడారు. విభిన్న పాలనతో అభివృద్ధికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని పేర్కొన్నారు. రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల కోసం ఆలోచిస్తాడు. రాజనీతిజ్ఞుడు వచ్చే తరం కోసం ఆలోచిస్తాడు. అలాంటి రాజ నీతిజ్ఞత చంద్రబాబు సొంతం. ఆంధ్రప్రదేశ్‌ను ఎక్కువ కాలం పరిపాలించిన ముఖ్యమంత్రిగా, అలానే సుదీర్ఘకాలం ప్రతిపక్ష నేత గా చరిత్రలో నిలచిపోయారు. నవ్యాంధ్రను శిథిలం నుంచి శిఖరం వైపు నడిపిస్తున్నారని సీఎం చంద్రబాబు సేవల్ని పలువురు ప్రశంసించారు.

నిర్వాహకులు మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని డైమండ్ జూబ్లీ పేరుతో అంగరంగ వైభవంగా జర్మనీలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా, క్విజ్ పోటీలు, రక్తదాన శిబిరాలు, బ్రెడ్ అండ్ ఫ్రూట్స్ డిస్ట్రిబ్యూషన్ జరగనున్నాయి. చివరి రోజు విజేతలకు బహుమతులు అందజేస్తామని వివరించారు

ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, హాంబర్గ్ టీడీపీ టీం శశిధర్ ఏమిరెడ్డి, విక్రమ్ తల్లపనేని, దినేష్ పాకలపాటి, కిషోర్ దాసుగారి, అఖిల్ ప్రసన్న దున్న, శ్రీకాంత్ గోళ్ళ, ఉజ్వల్ మారెడ్డి, ఫ్రాంక్ఫర్ట్ నుండి శ్రీకాంత్ కుడితిపూడి, మునిచ్ నుండి నరేష్ కోనేరు, పలువురు తెలుగు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు



## జగన్‌ది క్షుద్ర రాజకీయం..

# సాక్షి వార్తా పత్రిక కాదు.. వైసీపీ కర పత్రిక

## అంబేద్కర్ కంటే ఆయన ఏమైనా గొప్పవాడా?




- స్మృతివనంలో రాజ్యాంగ నిర్మాతకు అవమానం
- ప్రేమతో కాదు.. ఓ వర్గంపై కక్షతో దానిని కట్టారు
- తప్పుడు రాతలతో ప్రజలను మోసం చేస్తున్నారు
- అంబేద్కర్ ఆశయాలతో చంద్రబాబు పాలన
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

మంగళగిరి (చైతన్యరథం): తప్పుడు రాతలు, తప్పుడు మాటలు, దొంగ రాజకీయమే జగన్‌రెడ్డి జీవితమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన పత్రికవి చెత్త రాతలు..సాక్షి వార్తా పత్రిక కాదు వైసీపీ కరపత్రిక..జగన్‌రెడ్డిది క్షుద్ర రాజకీయమని ధ్వజమెత్తారు. అంబేద్కర్‌పై ప్రేమతో స్వరాజ్ మైదానంలో ఆయన విగ్రహాన్ని పెట్టలేదని ఒక వర్గంపై కక్షతో కట్టి నాటకాలు ఆడుతున్నారన్నారు. పల్నాడు జిల్లాకు చెందిన పశువేముల హరిచంద్ర హత్యను ఏపీలో టీడీపీకి అంటగట్టి తప్పుడు రాతలు రాశారు.. తెలంగాణ ఎడిషన్‌లో భూ తగాదాలో అల్లుడి చేతిలో మామ హత్య అంటూ నిజం రాశారు. ఇటువంటి తప్పుడు రాతలు రాసే కరపత్రిక సాక్షిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చంద్రబాబు కన్‌స్ట్రక్టర్ అయితే జగన్‌రెడ్డి పెద్ద డిస్ట్రక్టర్. నేడు దళితులకు మేలు జరుగుతుంటే ఏదో రకంగా వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పి 11 సీట్లకు పరిమితం చేసినా ఆయనలో మార్పు రావడం లేదు. ఇలానే ఉంటే వచ్చే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా రావని వ్యాఖ్యానిం చారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభ పెట్టడం కోసమే పూర్తిగా నిర్మాణం కాని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి దళితుల మనోభావాలను దెబ్బతీశారు. హైదరాబా ద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణం రూ.146 కోట్లతో నిర్మిస్తే జగన్‌రెడ్డి రూ.400 కోట్లు ఖర్చు చేశారు. 19 ఎకరాల స్వరాజ్య మైదానంలో భారీ విగ్రహ నిర్మా ణాన్ని చేపట్టడం ద్వారా రాజకీయంగా లబ్ధి కలుగుతుందని కలలు కన్నాడు. ఈ ప్రాం గణం వైసీపీ హయాంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ చేతిలోకి వచ్చాక కొందరు ఆదాయం కోల్పోయారు. పేదలు బాగుపడడం జగన్‌రెడ్డికి ఇష్టం లేదు కాబట్టే వారి పొట్ట కొట్టేందుకు ప్రయత్నం చేశారు. 2014-19 మధ్య కాలంలో అమరావతిలో సువిశా లమైన ప్రదేశంలో పార్కింగ్ సదుపాయాలతో ప్రజలకు అనుకూలంగా ఉండి పర్యాటక ప్రదేశంగా నిర్మించాలనుకున్న అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు చంద్రబాబు ప్రణాళికను రూపొందిస్తే జగన్ దానిని నిర్వీర్యం చేశారు. సామాజిక, న్యాయ మహా శిల్పం ప్రాంగణా న్ని ప్రైవేటుపరం చేస్తున్నారని ఆయన దత్త పుత్రిక సాక్షిలో అడ్డగోలుగా అబద్ధాలు రాయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.

### దళితులను జగన్‌రెడ్డి మోసగించారు

టీడీపీ ప్రభుత్వం అంటే నిర్మాణాలు చేపట్టి పేదలకు జీవనోపాధి కల్పించే ప్రభుత్వ ం.. వైసీపీ లాగా కూల్చేసి అందినకాడికి దోచుకునే ప్రభుత్వం కాదు. అసంపూర్తిగా ఉన్న అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో పనులు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. కానీ జగన్‌రెడ్డికి తప్పుడు వార్తలు రాయిస్తూ రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారు. దళితులంటే ఆయనకు ఇష్టం లేదు కాబట్టే కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టకుండా కుల చిచ్చుకు ప్రయత్నించారు. టీడీపీ ప్రభుత్వంలో పేద విద్యార్థులు పై చదువులు చదువుకునేలా "అంబేద్కర్ విదేశీ విద్య" పథకాన్ని ఏర్పాటు చేస్తే దానిని కూడా నిర్వీర్యం చేసి పేద ప్రజలను మోసం చేశారు. ఆ పథకానికి జగన్‌రెడ్డి పేరును పెట్టుకుని అంబేద్కర్‌ను అవమానించాడు. అంతేకాకుండా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కార్పొరేషన్ రుణాలు, భూమి కొనుగోలు పథకం, బుక్ బ్యాంక్ స్కీం, అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, కులాంతర విహహాల ప్రోత్సాహం వంటి సుమారు 29 పథకాలు జగన్ రద్దు చేసి దళితులకు ద్రోహం చేశాడు.

### వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులపై 56,981 దాడులు

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.33 వేల కోట్లు దారి మళ్లించిన ఘనుడు జగన్. గత ఐదేళ్ల వైసీపీ పాలనంతా దళితులకు అడుగడునా అవమానాలు, అన్యాయాలు, కన్నీళ్లే. డాక్టర్ సుధాకర్ నుంచి డ్రైవర్ సుబ్రమణ్యం వరకు ఒక్కొక్క గాథ వర్ణణాతీతం. దళితులపై అక్రమ అరెస్టులు మొదలు దాడులు, దౌర్జన్యాలు, మహిళలపై అఘాయిత్యా లు, అరాచకాలు, మారణకాండలు ఇలా జగన్ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యా లు విపరీతంగా పెరిగాయని స్వయంగా రాజ్యసభలో కేంద్రం లెక్కలతో సహా వివరిం చింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులపై 56,981 దాడులు జరిగాయి. 2014-19తో పోల్చితే వైసీపీ హయాంలో దళితులపై 10 రెట్లు దాడులు పెరిగాయి. వైసీపీ ఐదేళ్ల పాలనతో విసిగి వేసారిన దళితులు, బలహీన వర్గాలు గత ఎన్నికల్లో వైసీపీని మళ్లీ కోలు కోలేని విధంగా చావు దెబ్బకొట్టి కూటమికి పట్టం కట్టారని పేర్కొన్నారు.

### చంద్రబాబు పాలనలో దళితులకు న్యాయం

నేడు కూటమి ప్రభుత్వంలో దళితులు తలెత్తుకుని ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్న అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. బడ్జెట్‌లో ఎస్సీల సంక్షేమానికి రూ.20.218 కోట్లు కేటాయించ టం జరిగింది. ఎస్సీ యువత స్వయం ఉపాధితో తమ సొంత కాళ్ల మీద నిలబడాలన్న లక్ష్యంతో రూ.341 కోట్లతో 20,692 మందికి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రుణాలకు ప్రభు త్వం ప్రణాళిక రూపొందించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దళిత విద్యారుంథలు ఎంబీబీఎస్ సీట్లను సాధించేలా సామర్థం పెంచే విధంగా 7 ఎస్సీ ఐఐటీ-నీట్ కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. 3050 మంది ఎస్సీ విద్యా ర్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

### కూటమి పాలన దళితులకు స్వర్ణయుగం

అంబేద్కర్ విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తొలగించి అంబేద్కర్‌ను జగన్ అవమా నిస్తే నేడు కూటమి ప్రభుత్వం మళ్లీ అంబేద్కర్ పేరును పునరుద్ధరిస్తూ ఆ పథకాన్ని తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటుంది. ఎస్సీ విద్యార్థులకు గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన రూ.363 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తమ కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఎస్సీ రైతుల కోసం హార్టికల్చర్ అభివృద్ధిలో భాగంగా 2025 బడ్జెట్‌లో రూ.128.27 కోట్లు, ఎస్సీ రైతులకు పంట నష్టం నుంచి ఆదుకునేందుకు ఫసల్ బీమా యోజనకు రూ.141 కోట్లు కేటాయించారు. బాబు జగ్జీవన్‌రామ్ పథకం కింద ఎస్సీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం ఇస్తోంది. ఎస్సీల ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.50 వేల సాయం అందిస్తోంది. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు వారి పర్వదినం ఉగాది పండు గ నాడు పీ 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా చేసేం దుకు కూటమి ప్రభుత్వం పాటుపడుతోంది. పీ4 ద్వారా రాష్ట్రంలో దళితుల జీవితాలు మారబోతున్నాయి. దళితులకు కూటమి పాలన ఒక స్వర్ణ యుగం అన్న చందంగా ఈ ఐదేళ్లలో దళితులను అభివృద్ధి చేసి అంబేద్కర్ కన్న కలలను నిజం చేసేందుకు కూటమి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# చిరస్మరణీయుడు అంబేద్కర్

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- క్యాంప్ కార్యాలయంలో ఘన నివాళి

అమరావతి(చైతన్యరథం): దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా తాడేపల్లిలో తన క్యాంపు కార్యాలయంలో సోమవారం నివాళులర్పించారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన కృషి చిరస్మర ణీయుడని కొనియాడారు. అంబేద్కర్ జీవితం ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకు ఊపిరిపోసిందన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను గుర్తిస్తూ 1990లో అప్పటి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత అవార్డు భారతరత్నను ప్రకటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అంబేద్కర్ బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబు సంక్షేమ ఫలాలు అర్హుల కు అందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల అభ్యున్నతికి, పీ-4కు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపం చంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా పేరొందారన్నారు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ విధులు నిర్వర్తించిన విషయాన్ని మంత్రి



గుర్తు చేశారు. అంబేద్కర్ చిన్నతంలోనే అంటరానితనానికి గురయ్యారన్నారు. ఆనాడే ఆయన అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకు న్నారు. అంటరాని కులాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడితేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వాధించిన మహానీయుడు అంబేద్కర్ అని పేర్కొ న్నారు. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని భావించిన తొలి వ్యక్తి అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవ ప్రదమైన జీవనం సాగిస్తున్నా యన్నారు. అంబేద్కర్ జీవితం ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకు ఊపిరిపోసిం దన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను గుర్తిస్తూ...1990లో అప్పటి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత అవార్డు భారతరత్నను ప్రకటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అంబేద్కర్ సేవలు, పట్టుదల, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శ మన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ రచన కారణంగానే భారతదేశం సురక్షితమైన పాలకుల చేతిలో ఉందన్నారు. నిరంకుశ పాలకుల కోరలను ఓటు అనే వజ్రాయుధంతో పీకే శక్తిని ప్రజలకు అంబేద్కర్ ఇచ్చారన్నారు. అంబేద్కర్ బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబు సంక్షేమ ఫలాలు అర్హులకు అందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల అభ్యున్నతికి, పీ-4కు శ్రీకారం చుట్టారని మంత్రి సవిత కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, పలువురు డైరెక్టర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొ రేషన్ చైర్మన్ డూండి రాకేష్, పలువురు డైరెక్టర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో తెలుగుదేశం

**దళితుల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు | టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య | జయంతి సందర్భంగా నివాళులర్పించిన నేతలు**

మంగళగిరి (చైతన్యరథం): సమ సమాజ స్థాపన కోసం బడుగుల్లో వెలుగులు నింప డం కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ 134వ జయంతిని టీడీపీ కేంద్ర కార్యా లయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం అంబేద్కర్ జయంతి నిర్వహిం చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రాంతాలకు, కులాలకు, మతాలకు అతీతంగా అందరూ ఒకే తాటిపై నడిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్. నాడు రాజ్యాంగాన్ని ఎవరు రాస్తారని దేశమంతా సంకోచంలో ఉన్నప్పుడు నాటి గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ దానికి అంబేద్కర్ సమర్థుడని సూచించారు. అందుకు తగినట్లే ప్రపంచం మెచ్చుకునే లిఖిత రాజ్యాంగాన్ని మనకు అందించారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ పేదల ఉన్నతి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం. నాడు ఎన్టీఆర్.. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేస్తూ పేదల సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తున్నారని తెలిపారు.

### ఎన్టీఆర్ కృషితో అంబేద్కర్‌కు భారతరత్న

పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్ మాట్లాడుతూ చరిత్రలో కొంతమందిని మాత్ర మే ప్రజలు గుర్తుంచు కుంటారు. 134 సంవత్సరాలు అయినా వాడవాడలా, గ్రామ గ్రామాన ప్రతి మనిషి స్మరించుకుంటున్న గొప్ప వ్యక్తి అంబేద్కర్. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు, దేశా లకు అతీతంగా అందరి మనసులను చూరగొన్న గొప్ప నాయకుడు అంబేద్కర్. ఆయన మార్గం మానవాళికి అనుసరణీయం. అటువంటి గొప్ప వ్యక్తికి భారతరత్న ఇవ్వడానికి కాంగ్రెస్ ఆలస్యం చేస్తే.. నాడు నేషనల్ యునైటెడ్ ఫ్రంట్‌ను తీసుకువచ్చి ఎన్టీఆర్ అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చేందుకు కృషి చేశారు. టీడీపీ అంబేద్కర్



అడుగుజాడల్లో నడుస్తూ ఆయన భావాలను అమలు చేస్తోందనడానికి ఇదే నిదర్శనం. నాడు ఎన్టీఆర్ అమలు చేసిన ప్రతి పథకం అంబేద్కర్ వారసత్వంలో నుంచి పుట్టిన రిపబ్లికన్ పార్టీ మేనిఫెస్టోలో నుంచి వచ్చిన అంశాలే. అంతేకాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు అమ లు చేసే పథకాలు ఆయన భావజాలం నుంచి వచ్చినవే. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇంకా పోని అంటరాని తనం, రెండు గ్లాసుల సిద్ధాంతంపై పున్నయ్య కమిషన్ వేసి వాటిని రూపు మాపి అందరికి సమాన హక్కులను కల్పించిన గొప్ప వ్యక్తి చంద్రబాబు.. ఆయన వారసత్వాన్ని టీడీపీ కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

### దళిత బాంధవుడు అంబేద్కర్

ప్రభుత్వ సలహాదారు షరీఫ్ మాట్లాడుతూ భారతరత్న.. జాతి గర్వించే మహనీయు డు, చరిత్ర పుటల్లో నిలిచిపోయే మహానుభావుడు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉంది. సమ సమాజం కోసం.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన దళిత బాంధవుడు అంబేద్కర్. ఆయన అందించిన రాజ్యాంగానికి కొంతమంది తూట్లు పొడిచి మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్ర చేస్తున్నారు. వారికి దూరంగా ఉండాలి. ధర్మం, న్యాయం, రాజ్యాంగాన్ని మనం రక్షించినప్పుడే అవి మనల్ని రక్షిస్తాయ ని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ భారతదేశానికి శ్రీరామరక్ష వంటి రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్. రాజ్యాంగాన్ని టీడీపీ అనుసరిస్తూ అసమానతలను రూపుమాపుతూ సమసమాజ స్థాపనకు కృషి చేస్తుంది. ఇటువంటి రాజ్యాంగాన్ని తామెందుకు రాసుకోలేదంటూ పాశ్చాత్య దేశాలు మన దేశ గొప్పదనాన్ని ప్రశంసిస్తున్నాయంటే మన దేశ రాజ్యాంగ గొప్పతనం ఏపాటిదో అర్థం అవుతుందన్నారు.

### దేశ ప్రజలకు రాజ్యాంగం శ్రీరామరక్ష

మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ దేశ ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటున్నారంటే నాడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే సాధ్యమైంది. ప్రతిఒక్కరికీ స్వేచ్ఛ, సమాన అవకాశాలను కల్పిస్తూ దేశ ప్రజలం దరూ సుభిక్షంగా ఉండాలని అంబేద్కర్ కలలు గన్నారు. ఆయన కలలను నేడు టీడీపీ నిజం చేస్తూ ముందుకు వెళుతుందన్నారు. సమాజంలో మంచి జరుగుతుంటే కొన్ని దుష్ట శక్తులు ఓర్వలేక రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తుంటారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి రాజ్యాంగాన్ని గౌరవిస్తూ చెడును తరిమికొట్టాలని కోరారు. టీడీపీ నాయకురాలు వందనాదేవి మాట్లాడుతూ కొంతమంది కుల మతాలను రెచ్చగొట్టేందుకు కుట్రలు చేస్తున్నా రు.. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రెచ్చిపోకుండా అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటు పడాలని కోరారు. అధికార ప్రతినిధి పాతర్ల రామేష్ మాట్లాడుతూ గత ఐదేళ్లు ఈ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని జగన్‌రెడ్డి తుంగలో తొక్కాడు..అందుకే ప్రజలు గట్టి గా బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోబెట్టారు. ప్రజా నాయకుడు చంద్రబాబు అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారు. సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్న చంద్రన్నకు ప్రజలు అండగా ఉండి మన భవిష్యత్‌ను కాపాడుకోవాలన్నారు. దేవతోటి నాగరాజు మాట్లాడు తూ ఈ దేశంలో పుట్టిన ప్రతి మనిషి సమాన హక్కుతో బతకాలని అంబేద్కర్ కోరుకు న్నారు. కానీ గత ప్రభుత్వంలో ప్రజల స్వేచ్ఛను హరించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారు. దళితులపై దాడులు చేశారు. వీటి ఫలితమే మొన్నటి ఎన్నికలు.. మొదటి నుంచి దళితులను గౌరవిస్తూ వారికి అండగా ఉన్న పార్టీ టీడీపీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ దళితులకు అండ గా ఉంటూ వారి సంక్షేమానికి ప్రతి నిత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఏవీ రమణ, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, స్టేట్ క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోలుమట్ల ప్రేమ్‌కుమార్, వల్లూరి కిరణ్, రిసెప్షన్ సభ్యులు పర్చూరి కృష్ణ, షేక్ హాజీ హసన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా సంక్షోభం నుంచి గట్టెక్కించేలా కూటమి చర్యలు

## వైసీపీ హయాంలో అట్టడుగున ఆక్వా రంగం

వైసీపీ ప్రభుత్వం తన ఐదేళ్ల పాలనలో దేశంలో అత్యంత కీలకమైన ఆక్వా రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేసింది. "నాయకుడు మారితేనే రాష్ట్రానికి నయమ వుతుంది" అనే సామెత జగన్‌రెడ్డి పాలనలో నిజమైం ది. ఆక్వా రంగం అధిక రేట్లు, సబ్సిడీలు తగ్గించ డం, సాగుమీద అతి భారీ బాదుడి కారణంగా రైతులెవరూ ముందుకు అడుగేయలేకపో యారు. విద్యుత్ సరఫరా విషయంలో కూడా రైతులకు ప్రతికూల పరిస్థితులు సృష్టించబడ్డాయి.చంద్రబాబు పాలనలో కోస్తాను ఆక్వా హబ్‌గా మార్చారు. 2 లక్షల హెక్టార్ల కు ఆక్వా సాగును పెంచారు. ఎగుమతులలో మొదటిస్థానం సంపాదించి న ఘనత టీడీపీదే. అంతేకాక రాష్ట్రానికి ఏటా రూ.66 వేల కోట్ల జీవీఏ అందించిన ప్రభుత్వం టీడీపీ.

### విద్యుత్ విధానాలతో అతలాకుతలం

జగన్‌రెడ్డి హయాంలో ఆక్వా రంగం దారుణంగా నష్టపోయింది. రూ.1.50 యూని ట్ విద్యుత్ రేటు అంటూ ఇచ్చిన హామీని నెరవేర్చక, జోన్, నాన్ జోన్ పేరిట రైతులకు తలదన్నే దెబ్బకొట్టారు. విద్యుత్ బిల్లులు 60% పెరగడంతో పాటు నిరంతర విద్యుత్ కోతలు రైతులను డీజిల్‌పై ఆధారపడే పరిస్థితికి నెట్టాయి. దీని వల్ల ఎకరాకు రూ.70 వేల వరకు భారం వచ్చి పడింది. చిన్న, మధ్య తరహా రైతులు అప్పుల్లో కూరుకుపోయా రు. ఐదేళ్లలో రూ.1.12 లక్షల కోట్ల అప్పులతో విద్యుత్ రంగ సంక్షోభం దిశగా వెళ్లి.. డిస్కంలు దివాళా తీసే స్థితికి తెచ్చాడు జగన్‌రెడ్డి. ఆక్వా రంగానికి పూర్వవైభవం తీసు కురావడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ ముందుకు వెళుతుంది.

### వైసీపీ పాలనలో మద్దతు ధర లేక దుస్థితి

వైసీపీ ప్రభుత్వంలో మద్దతు ధరలు కూడా లేక ఆక్వారంగం పూర్తిగా కుప్పకూలి పోయింది. 100 కౌంట్ రొయ్యలకు రూ.240 మద్దతు ధర ప్రకటించిన

| టీడీపీ హయాంలో ఆక్వా రంగంలో పెరిగిన వృద్ధి రేటు | | వైసీపీ పాలనలో ఆక్వా రంగంలో దిగజారిన వృద్ధి రేటు | |
|---|---|---|---|
| సంవత్సరం | వృద్ధిరేటు | సంవత్సరం | వృద్ధిరేటు |
| 2015-16 | 21.89 శాతం | 2019-20 | 6.46 శాతం |
| 2016-17 | 19.32 శాతం | 2020-21 | 12.74 శాతం |
| 2017-18 | 30.15 శాతం | 2021-22 | 3.66 శాతం |
| 2018-19 | 19.19 శాతం | 2022-23 | 6.80 శాతం |
| సగటు వృద్ధి రేటు | **22.64 శాతం** | సగటు వృద్ధి రేటు | **7.42 శాతం** |

వైసీపీ ప్రభు త్వం అదే మళ్లీ రూ.210కి తగ్గించడం, ఆ రేటుకైనా కొనుగోలుదారులు లేకపోవడం వల్ల రైతుల నష్టాలు ఆకాశాన్ని తాకాయి. పంట దిగుబడులున్నా, ధరలు లేక ఆక్వా రైతు లు తీవ్రంగా నష్టపోయారు. రైతులకు ఎటువంటి ఆర్థిక భరోసా ఇవ్వకుండా గత ప్రభు త్వం చేతులు దులిపేసింది. కూటమి ప్రభుత్వం మార్కెట్ సెస్‌ను పూర్తిగా తొలగించి, రైతులకు మరింత ఊరటను కలిగించింది. అమెరికా విధిస్తున్న అధిక సుంకాల ప్రభా వంతో రొయ్యల ధరలు పడిపోకుండా, 100 కౌంట్ రొయ్యలకు కనీసం కిలోకు రూ. 220 వరకు ధర కల్పించాలంటూ ముఖ్యమంత్రి ఎగుమతిదా రులకు సూచించారు. రైతు లకు న్యాయమైన ఆదాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

### అమెరికా సుంకాల భారం..
### ఆక్వా రంగానికి మరో కష్టం

అమెరికా విధించిన 26% దిగుమతి సుంకాలు భారతీయ రొయ్యల ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇలాంటి అధిక సుంకాలు ఈక్వెడార్ లాంటి దేశాలపై కేవలం 10% ఉన్నా.. భారత్‌పై మాత్రమే అంతకుమించి అధిక భారం ఉండడం అన్యా యంగా మారింది. ఫలితంగా అమెరికా మార్కెట్ నుంచి వచ్చిన ఆర్డర్లు రద్దయ్యాయి. శీతల గోదాముల్లో నిల్వల సమస్య తలెత్తింది. మార్కెట్ అస్థిరతతో రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసింగ్ యూనిట్లు కలిసి తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. దీనితో ఆక్వా రైతు మరింత కుదేలయ్యాడు.

### మచిలీపట్నం కేంద్రంగా
### ఆక్వా అభివృద్ధికి భారీ ప్రణాళిక

అక్వా సంక్షోభం నుంచి ఆ రంగాన్ని గట్టెక్కించేందుకు కూటమి ప్రభుత్వం కీలకమై న చర్యలు తీసుకుంటోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఆక్వా రాజధానిగా మచిలీప ట్నాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఉన్నారు. "దారి చూపే దిక్సూచి లాంటి నాయకుడు చంద్రబాబు" అనే మాటకు ఇది నిదర్శనం. మచిలీపట్నం-రేపల్లె రైల్వేలైన్, తీరప్రాంత హైవే వంటి మౌలిక వసతుల ప్రాజెక్టులతో పాటు, ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కును బాపట్లలో స్థాపించేందుకు కేంద్ర సహకారంతో రూ.88.08 కోట్ల ప్రాజె క్టును ముందుకు తీసుకెళ్లారు. మార్చి 27న దీనికి అనుమతి కూడా లభించింది. గత వైసీపీ పాలనలో నిర్లక్ష్యం చేసిన ఈ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది.

### అమెరికా సుంకాలపై కేంద్రానికి లేఖ

చంద్రబాబు అమెరికా విధించిన 26% దిగుమతి సుంకాల వల్ల రైతులకు కలిగే నష్టాన్ని గమనించి తక్షణమే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాసి అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపేలా విజ్ఞప్తి చేశారు. "అర్థం తెలిసిన వాడు ముందే ఆలోచిస్తాడు" అన్న మాట చంద్రబాబు చర్యలతో అది రుజువైంది. ఎస్ఎఫ్ఎంఏతో మేత తయారీ సంస్థలతో చర్చించి మేత ఎమ్మార్పీపై కిలోకు రూ.4 తగ్గించాలన్న నిర్ణయం కూడా చంద్రబాబు సూచనలతోనే తీసుకోబడింది. సంక్షోభంలో రైతులకు భరోసా నిచ్చే ప్రభుత్వంగా కూటమి పాలన నిలబడుతోంది.

### సంక్షోభం నుంచే కాదు..
### భవిష్యత్ వైపు అడుగులు

కూటమి ప్రభుత్వం సంక్షోభ నివారణతో మాత్రమే కాక భవిష్యత్తులో ఆక్వా రంగాన్ని ప్రపంచస్థాయిలో నిలబెట్టే దిశగా పటిష్ఠ ప్రణాళికలు రచిస్తోంది. సాగర మాల ప్రాజెక్టు, ఆక్వా విశ్వవిద్యాలయాలు, శాస్త్రీయ సాగు పద్ధతుల ప్రోత్సాహం... ఇవన్నీ కలిపి కోస్తాం ధ్రను మరోసారి దేశ ఆక్వా గుండెగా మారుస్తున్నాయి. చంద్రబాబు మళ్లీ మార్గదర్శకుడి గా రంగంలోకి దిగారు. రైతులు ఇప్పుడు మరోసారి ఆశతో, ఆత్మవిశ్వాసంతో చెరువులు నింపుతున్నారు. "మంచి పంటకైనా మంచి విత్తనమే అవసరం-నాయకత్వం అదే విత్త నం" అనే మాటకు ఇది నిజమైన సాక్ష్యం. ఈ విధంగా కొనసాగితే ఆంధ్రప్రదేశ్ మళ్లీ దేశ ఆక్వా రంగానికి రాజధానిగా నిలవడం ఖాయం.

- నిర్మలాజ్యోతి. అనలిస్ట్

# బందరులో అత్యుత్తమ అంబేద్కర్ భవన్

- దేశంలోనే ఆదర్శవంతంగా తిర్చిదిద్దుతాం
- గత పాలకుల నిర్లక్ష్యంతో భవనం నాశనం
- అంబేద్కర్ జయంతిలో మంత్రి కొల్లు రవీంద్ర
- మచిలీపట్నంలో ఉచిత వైద్యశిబిరం ప్రారంభం




మచిలీపట్నం (చైతన్యరథం): విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని చాటి చెప్పి న అంబేద్కర్ స్ఫూర్తితో మచిలీపట్నంలో అత్యుత్తమ అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేస్తామని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నం జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛనిచ్చిన మహనీయుడు అంబేద్కర్. గతంలో కృష్ణా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయించి, పనులు ప్రారంభించినా తర్వాత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఫలితంగా భవనం మొత్తం నాశనమైపోయిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రూ.22 కోట్లతో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారని, త్వరలోనే జీవో రాబోతోం దన్నారు. పార్కింగ్, కమ్యూనిటీ హాల్, సమావేశం గదులు, అధికారులకు, విద్యార్థులకు వసతి సదుపాయాలు కల్పించడం ద్వారా రాష్ట్రంలోనే అత్యుత్తమమైన అంబేద్కర్ భవన్ మచిలీపట్నంలో నిర్మించేలా తీర్చిదిద్దుతామన్నారు. అవసరమైతే సీఎస్ఆర్ ఫండ్స్ కూడా ఇందుకు వినియోగించు కుంటామని తెలిపారు. సబ్‌ప్లాన్ నిధుల వినియోగం నుంచి బడ్జెట్ కేటాయింపులు, రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ల అమలు చేస్తున్న పార్టీ తెలుగుదేశం మాత్రమేనన్నారు. గత ఐదేళ్లు కార్పొరేషన్ల ద్వారా రూపాయి బడ్జెట్ కూడా ఖర్చు చేయకుండా దగా చేశారు. కానీ, నేడు మళ్లీ నిధులు కేటాయించాం. గతంలో సబ్సిడీ తీసుకుని యూనిట్ పెట్టలేదు. ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలను వినియోగించుకుని యువత స్వయం ఉపాధి పొందాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. అవసరమైన స్కిల్ డెవలప్మెంట్ కూడా అందించి యూనిట్లను ఏర్పాటు చేయించబోతున్నామని తెలిపారు. చంద్రబాబు డ్వాక్రా గ్రూపులను ప్రారంభించి రాష్ట్ర మహిళలను దేశానికి, రాష్ట్రానికి ఆర్థిక మూలస్తంభంగా మార్చారు. బ్యాంకర్లు కూడా డ్వాక్రా సంఘాలకు రుణాలివ్వడానికి ఆసక్తి చూపుతున్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ముందుకుసాగుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వేచ్ఛ కల్పించేలా పాలన జరుగుతుందని పేర్కొన్నారు.



**ఉచిత వైద్యశిబిరం ప్రారంభం**

అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మచిలీపట్నం లక్ష్మీ టాకీస్ ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహానికి మంత్రి కొల్లు రవీంద్ర పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎన్ కన్వెన్షన్ హాలులో స్ఫూర్తి, మదర్‌థెరిస్సా ఫౌండేషన్, దళిత జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారం భించారు. మచిలీపట్నంలో అంబేద్కర్ భవన్ శిథిలా వస్థకు చేరుకుందని, అదే స్థానంలో నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నాలుగు అంతస్తుల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, లైబ్రరీ సహా విద్యార్థులకు అవసరమయ్యే విధంగా తీర్చిదిద్దబోతున్నట్లు తెలిపారు. ఏడాదిలోనే అంబేద్కర్ భవనం అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జనసేన ఇన్‌చార్జి బండి రామకృష్ణ, జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు, ముడా చైర్మన్ మట్ట ప్రసాద్, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# రైతుకు నష్టం వాటిల్లితే సహించేది లేదు

- నిబంధనలు ఉల్లంఘించే మిల్లుల డీ ట్యాగ్
- అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్లతో సేకరణ
- 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్ పట్టలు
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్



గొల్లపూడి (చైతన్యరథం): రైతుకు నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామ ని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని పౌరసరఫరాల మంత్రి నాదెం డ్ల మనోహర్ స్పష్టం చేశారు. కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్‌తో కలిసి గొల్లపూడి మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రాయన పాడు, పైడూరుపాడులో పర్యటించి రైతుల ధాన్యపు రాశులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్యమైనందున ఈ-పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలన్న ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ విజ్ఞప్తి మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలి వెళ్లిన రూ.400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు ఎన్‌టీఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు, రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని.. రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని..ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని భరోసా కల్పించారు. విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాస్ ఆయన వెంట ఉన్నారు.

# శాప్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

విజయవాడ (చైతన్యరథం): శాప్ కార్యాలయంలో అంబేద్కర్ 135వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వానికి సహకరించాలి

- రైతుల్ని ఇబ్బంది పెడితే సహించేది లేదు
- మిల్లర్ల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ (చైతన్యరథం): ధాన్యం కొనుగోళ్ళలో ప్రభుత్వానికి మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంత్రి నాదెండ్ల సోమవారం.. గొల్లపూడి, రాయనపాడు, పైదురుపాడుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం నగరంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎన్టీఆర్ జిల్లాలోని రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోళ్లపై మంత్రి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతుల నుండి మిల్లర్లపై అనేక ఆరోపణలు వస్తున్నాయని, ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. మిల్లర్ల విషయంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నప్పటికీ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయటం సహించరానిదన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం చెల్లించవలసిన రూ. 400 కోట్ల రూపాయల బకాయిలను మిల్లర్లకు చెల్లించామని గుర్తు చేశారు. తేమశాతం, నూకల సాకు చూపి రైతులను ఇబ్బందులకు గురి చేయరాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ధాన్యం కొనుగోళ్లపై ప్రతిరోజు సమీక్షిస్తూ ఏ రైతు ఇబ్బంది పడకూడదని ఆదేశిస్తున్నారన్నారు. ఇప్పటికైనా మిల్లర్లు పద్ధతి మార్చుకొని ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలన్నారు. దళారీ వ్యవస్థను సహించేది లేదని అన్నారు. ధాన్యం అన్లోడ్ విషయంలో కాలయాపన చేయటం రైతును ఇబ్బంది పెట్టడమేనని, 24 గంటల్లో మార్పు రావాలన్నారు. పంట దిగుబడి విషయంలో రైతు సంతోషంగా ఉన్నాడని, కొనుగోలు జరిగిన 24 గంటల్లో నగదు రైతు ఖాతాలకు జమ అవుతున్నప్పటికీ, మిల్లర్ల విషయంలో రైతు అసంతృప్తిని అర్థం చేసుకొని పూర్తి సహకారం అందించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

# అంబేద్కర్ విగ్రహ స్లాబ్ నిర్మాణం కోసం మంత్రి రామానాయుడు శ్రమదానం

- అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాలన్నిటికీ దశల వారీగా నిర్మాణాలు
- రాజ్యాంగ నిర్మాత స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చా
- చింతపర్రు అరుంధతి పేటలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి







పాలుకొల్లు (చైతన్యరథం): అంబేద్కర్ స్ఫూర్తితో చింతపర్రు అరుంధతిపేటలో అంబేద్కర్ విగ్రహ స్లాబ్ నిర్మాణ పనుల్లో మంత్రి రామానాయుడు శ్రమదానం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం విగ్రహ స్లాబ్ నిర్మాణ పనుల్లో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్లాబ్ నిర్మాణ పనులను ఆ ప్రాంత ఎస్సీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. స్లాబ్ సెంట్రింగ్ పనుల్లో మంత్రి రామానాయుడు స్వయంగా పైకి ఎక్కి, చెక్కలు అమర్చి, మేకులు కొట్టే పని చేశారు. ఐరన్ కటింగ్ చేసి భుజంపై ఎత్తుకొని పనుల వద్దకు చేర్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా సెంట్రింగ్ కార్మికులతో పనిలో మమేకమయ్యారు . మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్ళల్లో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొలిగా ఆర్య పేటలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహల స్లాబ్ నిర్మాణ పనుల్లో శ్రమదానం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆ రోజే ఆయన నియోజకవర్గంలోని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలన్నింటికీ స్లాబులు వేసి నీడ కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే అంబేద్కర్ జయంతి రోజున విగ్రహ స్లాబ్ పనుల్లో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని, తన తండ్రి ధర్మారావు పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలన్నిటికీ స్లాబ్ నిర్మాణాలను దశల వారీగా పూర్తి చేస్తానని చెప్పారు. మహనీయుల విగ్రహాల స్థాపన, వాటి పరిరక్షణ పనుల్లో స్వయంగా పాల్గొంటే ఎంతో ఆనందం, సంతృప్తిని ఇస్తుందన్నారు.ఏ పని నైనా ఆదేశాలు ఇచ్చి చేయించడం కంటే ఆచరించి చూపిస్తేనే ప్రజలు అనుసరిస్తారన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి వేడుకలను సంవత్సరం పొడవునా ఘనంగా నిర్వహించానన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనాన్ని సుందరమనంగా నిర్మిస్తే గత వైసిపి ఐదేళ్లలో కనీసం రంగులు కూడా వేయకుండా విధ్వంసానికి గురిచేసిందన్నారు. మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తున్నానన్నారు. తాను మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యేందుకు ఎస్సీ వర్గాలు అండగా నిలిచారని వీరి రుణం తీర్చుకునేలా పనిచేస్తున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ ప్రాంతాల అభివృద్ధికి ఎస్సీ ఉప ప్రణాళిక నిధుల ద్వారా నియోజకవర్గ మొత్తం మీద రూ 250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా గత వైసిపి ప్రభుత్వం లో ఐదు రూపాయలు కూడా ఖర్చు చేయలేదన్నారు. అంబేద్కర్ భావజాలానికి పీ 4 విధానానికి అవినాభావ సంబంధం ఉందన్నారు.డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అంబేద్కర్ వాదిగా ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తున్నట్లు చెప్పారు.

**వాడవాడలా జయంతి వేడుకలు**

పాలకొల్లు నియోజకవర్గం లో వాడ వాడలా జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. పాలకొల్లు పట్టణ గాంధీ బొమ్మల సెంటర్, పూలపల్లి అంబేద్కర్ భవనం, పూలపల్లి సెంటర్, 10, 16 వార్డుల్లో, ఆగరు తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో అంబేద్కర్ విగ్రహానికి మంత్రి రామానాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటమ నాయకులు, ఆయా ప్రాంతాల ఎస్సీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బి.ఆర్.అంబేద్కర్‌కి ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం): భారత రాజ్యాంగాన్ని నిర్మించి ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన కృషి చాలా గొప్పదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వ్యాఖ్యానించారు. మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండల కేంద్రాల్లో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అట్టడుగువర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని, ఆ మహనీయుని సేవలు స్మరిస్తూ స్మృతికి నివాళులర్పిస్తున్నామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా మన దేశాన్ని తీర్చిదిద్దడంలో అంబేద్కర్ కృషి ఎనలేనిదని, భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని తెలిపారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు కృషి చేద్దాం. దళితుల కోసం ఆయన చేసిన సేవలు ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కొండయ్య, ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, నియోజకవర్గ ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, ఎస్ఎంసి చైర్మన్ రాజేష్, దూళికేశ్వరరావు, అనిల్ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముంబైలోని చైత్యభూమి వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించినఎమ్మెల్యే బోనెల



ముంబై /(చైతన్యరథం): డాక్టర్ బి.ఆర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం నాడు ముంబైలోని చైత్యభూమి వద్దఉన్న బాబుసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. పార్వతీపురం నుండి నేరుగా ఆయన ముంబాయి వెళ్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తో కలిసి ఈవేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు మరువరానివన్నారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా అంబేద్కర్ చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. భారత రాజ్యాంగంలో ఈయన ప్రవేశపెట్టిన సంస్కరణలు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈయన దేశానికి చేసిన సేవను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. అంబేద్కర్ గొప్ప మేధావి, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడనని కొనియాడారు. ఆయన అణగారిన బలహీనవర్గాల అభ్యుదయం కోసం, కులనిర్మూలన కోసం ఎంతగానో పాటుపడ్డారని, దళితుల, గిరిజనులు, బహుజనులు సామాజిక హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని, ఆయన సేవలు నేటితరాలవారికి ఆదర్శమన్నారు. దేశ ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో, పరస్పర గౌరవంతో వసుధైక కుటుంబంలా కలిసిమెలసి జీవించాలనే దృఢ సంకల్పంతో రాజ్యాంగాన్ని రచించారని, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుతో దేశంలో కుల, మత, లింగ విభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు, సమాన వేతనాలు, సమానత్వంను కల్పించిన మహనీయుడు అని కొనియాడుతూ, గొప్ప విద్యావంతుడని కొనియాడారు. ఆయనస్ఫూర్తిని, త్యాగనిరతిని ఆదర్శంగా తీసుకుని సమ సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన బూరుగుపల్లి



నిడదవోలు (చైతన్యరథం): డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నిడదవోలు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరావు, ప్రధానకార్యదర్శి తిరుపతి సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




రంపచోడవం (చైతన్యరథం): సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంబేద్కర జయంతి సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ దంపతుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఐటీడీఏ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి మానవహారంగా నిలబడి జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నతమైన చదువు చదివి ఎంతో గొప్ప వ్యక్తి అయ్యారని అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారంగా అన్ని వర్గాల వారికి ఫలాలు అందించాలని లక్ష్యంతో పని చేశారని అన్నారు. ఆయన కలలుగన్న రాజ్యంలో మనమందరం ఉన్నామని చెప్పారు. దళిత, గిరిజనులు విజ్ఞప్తి మేరకు అంబేద్కర్ నూతన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు తమ వంతుగా రూ.99,999/- ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, సబ్ డిఎఫ్ఓ టి అనూష, తాసిల్దార్ రామకృష్ణ, ప్రజలు, ప్రజాప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, దళిత, గిరిజన, ఉద్యోగ, సామాజిక సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

**●కాకినాడలో నివాళులర్పించిన టీడీపీ నేతలు**



కాకినాడ (చైతన్యరథం): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ప్రపంచములోనే గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదు... అందరివాడు అని జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ వ్యాఖ్యానించారు. సోమవారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ.. ఈ దేశంలో ప్రతిపౌరుడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారంటే అందుకు కారణం అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమేనన్నారు. అంటరానితనానికి, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా, బడుగుల హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి. నేను మీ చేతికి పదునైన కత్తిని ఇవ్వడం లేదు... అన్నింటికంటే శక్తివంతమైన ఓటు అనే ఆయుధాన్ని ఇస్తున్నాను అని నాడే అంబేద్కర్ చెప్పిన మాట ఎప్పుడూ అనుసరణీయమని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పిస్తూ... వారి ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని కోరారు.

ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ... భారతదేశ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరు డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ కేవలం ఒక న్యాయవాదిగా, రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, ఒక గొప్ప సంఘసంస్కర్తగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు. దళితుల విద్య, ఆర్థిక అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు. మహిళల హక్కుల కోసం కూడా ఆయన గట్టిగా పోరాడారు. ఆయన చూపిన బాట నేటికీ మనకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని కొండబాబు అన్నారు.

ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను ఎన్టీఆర్, చంద్రబాబు నాయకత్వంలోని గత తెలుగుదేశం ప్రభుత్వాలు ఈ రాష్ట్రములో అమలు చేసి చూపించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో దళితులు చదువుకునేందుకు అనేక అవకాశాలను కల్పించింది. దళితులు విదేశాల్లో చదువుకునేందుకు విదేశీ విద్యా పథకాన్ని ప్రవేశపెడితే వైసీపీ ప్రభుత్వం దానిని రద్దు చేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి ఈ పథకాన్ని అమలు చేస్తుంది. సబ్ ప్లాన్ ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం అన్ని దళితవాడలలో సిమెంట్ రోడ్డు వేస్తే వైసీపీ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ కూడా ఎత్తి వేసింది. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేస్తూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, టౌన్ మల్లిపూడి వీరు రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, భూపాలపట్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం రూపంలో అంబేద్కర్ మనతోనే ఉన్నారు

**●అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**●ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సొంత నిధులు రూ.3 లక్షలతో అంబేద్కర్ నగర్, రామదాసుపేటలో విగ్రహాలు ఏర్పాటు**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజ్యాంగం రూపంలో అంబేద్కర్ మహాశయుడు మనతోనే ఉన్నారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా తన సొంత నిధులు రూ. 3 లక్షలతో 13వ వార్డు అంబేద్కర్ నగర్, 46 వ డివిజన్ రామదాసు పేటలో నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహాలను సోమవారం ఆయన ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ముందుగా కూటమి ప్రభుత్వం అధికారికంగా గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ... మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం బలం నిరూపించుకోవడానికి కాదని అంబేద్కర్ గొప్పదనం గురించి ఈతరం, భవిష్యత్తు తరాలు తెలుసుకునేందుకని పేర్కొన్నారు. ఆయనను ఎందుకు కొలుస్తున్నాము, ఎందుకు జయంతి వర్ధంతి చేస్తున్నాం, ఆయన ప్రాముఖ్యత ఏమిటనేది అందరికీ తెలియాలని ఆయన అన్నారు. ఈరోజు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామన్నా, కులమతరహిత సమాజం కోసం కృషి చేస్తూ ఉన్నామన్నా, ఇన్ని కులాలు సఖ్యతగా జీవిస్తున్నా మన్నా అందుకు రాజ్యాంగం కారణమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను దైవంగా భావించాలని ఈతరమే కాదు, భవిష్యత్తు తరాలు కూడా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను గుర్తుపెట్టు ఉంటాయని ఆయన అన్నారు. ఆయన స్ఫూర్తితో అందరు ముందుగా వెళదామని చెప్పారు. గత ఐదేళ్ళు వైసీపీ పాలనలో దళితులపై దాడులు, శిరోముండనాలు, చంపి డోరు డెలివరీ చేయడం, వేధింపులు చూశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. దళితులను ఆర్థికంగా ఆదుకోవడం కాని, ప్రోత్సాహించడం కాని జరగలేదని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది అంబేద్కర్ జయంతి సందర్భంగా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారధ్యంలో దళితులకు రుణాలు ఇస్తున్నారని, ఎస్సీ లోన్లు ప్రారంభించు కుంటున్నామని, దళితులంటే కారు డ్రైవర్లు కాదు, ఓనర్లనే ఆలోచనతో ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రూపంలో బ్రతికే ఉన్నారు : మంత్రి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ద్రాక్షారామ జగన్నాయకపాలెం, చిన్న తాళ్ళపాలెంలో ఉన్న నవ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన ఇన్‌ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. స్త్రీలకు ఓటు హక్కు, సమానత్వపు హక్కు, కార్మిక హక్కులు, అందించిన గొప్ప మేధావిగా అభివర్ణించారు. భారత రాజ్యాంగం రచనలో ఆయన కృషి ఎనలేనిదని, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, దళిత సంఘాల నేతలు, మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం
## : మద్దిపాటి వెంకటరాజు, మాజీమంత్రి కె.ఎస్ జవహర్



గోపాలపురం (చైతన్యరథం) : "ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది" అన్నారు భారతరత్న డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగువర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దాం. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం. అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వ్యాఖ్యానించారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబుసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గోపాలపురం నియోజకవర్గం యార్నగూడెంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తెలుగుదేశంపార్టీ మాజీమంత్రి, జాతీయ ప్రధాన కార్యదర్శి రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్షులు కె.ఎస్.జవహర్, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వహక కార్యదర్శి పసలపూడి సుభాష్ చంద్రబోస్, పార్లమెంట్ తెలుగు రైతు కార్య నిర్వహక కార్యదర్శి పి.వి.వి భద్రం తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్

**●అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ...**



మండపేట (చైతన్యరథం): ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ సంబంధిత నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శనీయులనీ రాష్ట్ర అంచనాల కమిటి చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండపేట లో టీడీపీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించాయి. ఆయా కార్యక్రమాలకు ఎమ్మెల్యే వేగుళ్ళ, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రు వరప్రకాష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 7,8 వార్డులలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు, కరాచి సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, 11వ వార్డు న్యూ కాలనీలోను, పదో వార్డు హరిజనపేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే వేగుళ్ళ, ప్రకాష్‌లు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయా వార్డులలో కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తుచేసుకున్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# రాజ్యాంగ విలువలను కాపాడటమే అంబేద్కర్‌కు మనమిచ్చే నిజమైన నివాళి




కొత్తపేట (చైతన్యరథం): రాజ్యాంగ విలువలను కాపాడటమే మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు మనమిచ్చే నిజమైన నివాళిఅని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరియు జనసేన ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వాతంత్ర్య పోరాట వీరుడిగా, రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ సేవలు మరువలేనివని కొనియాడారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కోసం,ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. కుల వ్యవస్థ,అస్పృశ్యత నిర్మూలన పోరాడిన మహనీయుడనికి ఘన నివాళులు అర్పించడం అంటే ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమన్నారు. గత అయిదేళ్లలో దళిత వర్గాలపై దాడులు ఎక్కువ జరిగాయని, ప్రాణాలు కూడా పోయాయిన దళిత బిడ్డలకు ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నానని గుర్తు చేసుకున్నారు.

# భారతరత్నకు గుంటూరులో ఘన నివాళి



గుంటూరు నగరంలోని లాడ్జి సెంటర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా విగ్రహానికి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటిరాజేంద్రప్రసాద్, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, మాజీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ మద్దిరాల మ్యాని, చిట్టీబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# సమాజంలో అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం అంబేడ్కర్ : గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): సమాజంలో అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం, దురహంకారంపై గొంతెత్తిన స్వరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గములో పలుచోట్ల ఏర్పాటు చేసిన వేడుకలలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి నేతలు మరియు ఎస్సీ సెల్ నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లాడ్జి సెంటర్ మరియు అమరావతి రోడ్డులోని వేలాంగిణి నగర్ వద్ద అంబేద్కర్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించి, అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అదేవిధంగా వేళాంగిణి నగర్ వద్ద పేద విద్యార్థులకు పుస్తకాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఒక పండగ వాతావరణంలో జరుగుతున్నాయని, మహనీయులకు మరణం ఉండదు అనేందుకు అంబేద్కర్ జయంతి వేడుకలే నిదర్శనమన్నారు. 134వ జయంతి సందర్భంగా ఆయన చేసిన కృషిని, ఆయన ఆశయాలను ప్రతి యువత ముందుకు తీసుకొని వెళ్ళాలి. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సమాజ హితం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. రాజ్యాంగ పితామహుడుగా ఆయన దేశ ప్రజల మదిలో పదిలమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఏ సమాజంలో అయితే స్త్రీ సాధికారత అధికముగా ఉంటుందో అది అభివృద్ధి చెందిన సమాజంగా నిర్మితం అవుతుందని, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని బోధించే మతాన్ని బాబాసాహెబ్ నమ్మారని, జీవితం సుదీర్ఘంగా కాకుండా గొప్పగా ఉండాలని అంబేద్కర్ తెలిపారన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అణుగుణంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.

# దళిత జాతిరత్నం బి.ఆర్ అంబేద్కర్



గుంటూరు (చైతన్యరథం): సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజమాష్టారు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, మహామేధావి, భారతదేశ దార్శనికుడు... ప్రపంచానికే అతిగొప్ప ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రూపొందించిన దళిత జాతిరత్నం... కుల, మత, వర్గ వివక్షత లేకుండా ప్రజలందరికి సామజిక న్యాయం అందించాలన్నదే అంబేద్కర్ ఆశయమని అన్నారు. భారతదేశంలో సామజిక న్యాయం అమలు కోసం పరితపించి, సమాజంలో అణగారిన నిమ్న, దళిత వర్గాల శ్రేయస్సు కోసం, వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ ఆశలు, ఆశయాలు నిత్య నూతనమైనవి, ఆదర్శమైనవి, ఆచరణీయమైనవి, అంబేద్కర్ ఆశలు, ఆశయాల సాధనకు తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి కృషి చేస్తూనే ఉందని తెలిపారు. వారి ఆశయాలను మనందరం ఆచరించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు.

# విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం : మంత్రి గుమ్మడి



మైలవరం (చైతన్యరథం): "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి యువతికి మార్గదర్శిగా నిలవాలి. విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ గొప్పస్థాయికి ఎదగాలి." అని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మైలవరం నియోజకవర్గం కొండపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతి, హక్కుల సాధన కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. రాజ్యాంగ రచనలో ఆయన కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి వల్లనే భారత్ ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా ఎదిగిందని గుర్తు చేశారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి అక్కచెల్లెళ్ల తిరగాలని ఆయన ముఖ్య ఉద్దేశమని మంత్రి తెలిపారు. అంబేద్కర్ జీవితంలో ఉన్న పట్టుదల, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. అంబేద్కర్ బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నడుస్తున్నారని, సంక్షేమ ఫలాలు అర్హులందరికీ చేరాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల అభివృద్ధికి పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మంత్రి సంధ్యారాణి ప్రసంశించారు. అంబేద్కర్ కలలు కనిన సమానత్వ సమాజంలో నిర్మాణంలో 'అంబేద్కర్ కలలు కనిన సమానత్వ సమాజం నిర్మాణంలో మీరు విద్యను ఆయుధంగా మార్చుకొని ముందుకు వెళ్లాలి. ప్రభుత్వం మీ భవిష్యత్తు కోసం కట్టుబడి పనిచేస్తోంది." అని సంధ్యారాణి తెలిపారు.

# సంస్కరణలకు ఆద్యుడు బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్

●ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): భారత రాజ్యాంగ విలువలను పాటించడమే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కి నిజమైన నివాళి అని ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గన్నవరంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... భారతదేశ రాజకీయాల్లో స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఎంతోమంది రాజకీయ నాయకులు ఉన్నప్పటికీ విదేశాల్లో పర్యటించి తిరిగి భారతదేశానికి వచ్చి స్వాతంత్రం కోసం పోరాడిన వ్యక్తులు జాతిపిత మహాత్మా గాంధీని గుర్తు చేసుకుంటూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి 1952వ ఏడాదిలో హిందూ యాక్ట్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇవ్వాలని ఆనాడే ప్రతిపాదించినప్పటికీ ఆ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంతో తన పదవికి రాజీనామా చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. ఎన్డీఏ కూటమి నియమిస్తున్న నామినేటెడ్ పదవుల్లో, తెలుగుదేశంపార్టీ నూతనంగా నిర్మించబోయే కమిటీల్లో కూడా మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాలకు చెందిన వారికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.

# సమాజంలో అవాంతరాలు తొలగించిన వ్యక్తి అంబేద్కర్



ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్, దళిత నాయకులు దేవరపల్లి ఆంజనేయులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం శ్రీరఘురాం వూట్లాడుతూ... డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేడు జన్మదినం, మొత్తం భారత జాతి అంతా ఆయనను స్మరించుకుంటున్నారు. మన మధ్య ఆయన లేకుండా పోయి 69 సంవత్సరాలైపోయింది. ఆయన బ్రతికున్న కాలం కన్నా కూడా ఆయన మనకేదైతే మార్గనిర్దేశం చేసి వెళ్లారో ఏదైతే మనకి మన నడవడి ఇలా ఉండాలా, పరిపాలన ఇలా జరగాలా, ఈ సమాజంలో ఉన్నటువంటి అవాంతరాలన్నీ తొలగి పోవాలా అనే దానికి ఆయన నిర్దేశించిన సూత్రాలు నేడు అమల్లోకి మనం తీసుకొస్తున్నాం. 75 సంవత్సరాల భారత రాజ్యాంగ చరిత్ర మనం చూసినట్లైతే మహామహులు జన్మించిన ఈ భారత దేశంలో ఎన్నదగిన భారత జాతిరత్నం బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు, ఆయన కన్న కలలన్నీ మరి ఇప్పుడిప్పుడే సాకారం కావటానికి సూచనలు కనిపిస్తున్నాయని అన్నారు.

# తెలుగువారి ప్రతిభను విశ్వవ్యాప్తం చేసిన వ్యక్తి చంద్రబాబు

బాపట్ల (చైతన్యరథం): రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం భీమవరంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలు ఆవిష్కరించారు. ముందుగా భీమవరానికి చేరుకున్న ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు, మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ రైతులకు 9 గంటల పాటు విద్యుత్ రాత్రి వేళలో కాకుండా పగటిపూట ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయాలనే ప్రణాళికలు తయారు చేశామన్నారు. నాణ్యమైన విద్యుత్‌ను రాష్ట్ర ప్రజలకు అందించటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం కట్టుబడి ఉందని మంత్రి చెప్పారు. దేశంలోనే అత్యంత బలమైన ప్రాంతీయ పార్టీగా టీడీపీ మారిందని అన్నారు. అంతే కాకుండా కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ టీడీపీ అని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబును అరెస్టు చేసి కార్యకర్తల మనోబలం దెబ్బతీయాలని చూశారని మంత్రి గొట్టిపాటి తెలిపారు. తెలుగువారి ప్రతిభను విశ్వవ్యాప్తం చేసిన వ్యక్తి చంద్రబాబు అని గొట్టిపాటి కొనియాడారు.







# నవభారత నిర్మాతకు వాడవాడలా నీరాజనాలు









**నెల్లూరు:** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా డా: బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికిరూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ నగర మేయర్ నందిమండలం భాను శ్రీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, ఎం.పీ.పీ. బూడిద విజయ్ కుమార్, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, కార్పొరేటర్లు బద్దెపూడి నరసింహగిరి, తాళ్లూరు అవినాష్, దుద్దగుంట (ఒరిస్సా) శ్రీనివాసలు రెడ్డి, టిడిపి నాయకులు అరవ శ్రీనివాసులు, మాతంగి కృష్ణ, ఊరందూరు సురేంద్రబాబు, శైలేంద్ర బాబు, వాదనాల వెంకటరమణ (చిట్టి), కనపర్తి గంగాధర్, కుమార్ హరికుమార్, పూడి ఆనంద్ , గుంటి క్రిష్ణయ్య, పంత్రంగి అజయ్, యేసయ్య, చిన్నబాబు, నందిపాటి శ్యామ్, బిరదల సుభాష్, ఉయ్యాల జగన్, కమతం అశోక్, గోపి, మన్నేపల్లి రఘు, నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, హజరత్ నాయుడు, సారంగం గున్నయ్య, బత్తల కృష్ణ, శేషు యాదవ్, మేఘనాథ్ సింగ్, ఆషిక్ అలీ ఖాన్, కటకం చైతన్య, అబుబకర్, కొండశెట్టి సతీష్, విగ్నేశ్వరరావు, బాబూజీ పాల్గొన్నారు.

## కోవూరులో...

కోవూరు: కోవూరు లోని చేజర్ల వేంకటేశ్వర రెడ్డి కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్రపటానికి, చర్చిరోడ్డు లోని అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు ముసలి సుధాకర్, ధార విజయ బాబు,ఇంటూరి విజయ్, చెంబేటి పెంచలయ్య, బాలా రవి,కుమార్,ఇందుపూరు మురళీ కృష్ణ రెడ్డి, కుమార్,గోరిపాటి నరసింహ,మరుబోయిన వెంకటేశ్వర్లు, సజ్జా అశోక్, పోలిదాసు శ్రీనివాసులు, కలీల్, కాకి భగవాన్,గేమిడి శివకృష్ణ, నారాయణ,బొడ్డు శ్రీనివాసులు, సలపాక్షి వినయ్, పూల యశ్వంత్, తమీదల ప్రతాప్, దువ్వూరు రంగారెడ్డి, పుల్లూరు మదన్, తాళ్ళపాక లక్ష్మయ్య,చల్లా సూర్య, నిమ్మకాయల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో....

ఉదయగిరి: పట్టణంలోని చెంచు రామయ్య నగర్ లోని చంచల బాబు అతిథి గృహం నందు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న మైనార్టీ నాయకులు షేక్ రియాజ్ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నల్లిపోగు రాజా మాజీ మండల కన్వీనర్ బచ్చా నరసింహ దుత్తలూరు మాజీ మండల అధ్యక్షులు శ్రీ రవీంద్రబాబు సందని కాంసా తదితరులు పాల్గొన్నారు

## మార్కాపురంలో...

మార్కాపురం: ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్ లో వేములకోట వద్ద ఉన్న నూతనంగా స్థాపించిన పగడాల లక్ష్మిరెడ్డి హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకల సందర్భంగా మార్కాపురం మున్సిపాలిటీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బీసీ కార్పొరేషన్ సౌజన్యంతో స్వయం ఉపాధి నిమిత్తం మహిళలకు మార్కాపురం పట్టణంలోని 17 వ సచివాలయంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడారు. పొదిలి మండల కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు, పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు, కార్పొరేషన్ సబ్సిడీ లోన్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నగరిలో...

నగరి: రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఘనంగా నివాళు లర్పించారు. నియోజకవర్గ నాయకులతో కలిసి నగరిలో డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## కావలిలో..

కావలి : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్ ,రాష్ట్ర కార్యదర్శి మొగలి కల్లయ్య, దావులూరి దేవకుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

## వింజమూరులో...

ఉదయగిరి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని వింజమూరులోని బంగ్లా సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి డిఎం అండ్ హెచ్ ఓ కే మాశిలామణి మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగ పట్ల వెంగయ్య భూదాల ప్రేమ దాస్ పెద్దన్న ఆనంద్ తదితరులు ఉన్నారు.

## సమసమాజ స్వాప్నికుడు

కోవూరు: విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, సమసమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ ( జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లిలో...

తంబళ్లపల్లి: నియోజకవర్గం ములకలచెరువు మండలం మొలకలచెరువు టౌన్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నాయన చెరువుపల్లి రోడ్డు మార్గంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డితోపాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజంపేటలో...

రాజంపేట: భారతరత్న, రాజ్యాంగ నిర్మాత శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అడుగుజాడల్లో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ ప్రతి నాయకుడు ముందుకు వెళ్లాలని రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజంపేటలోని బైపాస్ ఎన్టీఆర్ సర్కిల్, ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అనుబంధ ఎస్సీ సంఘాల నాయకులు అభిమానులు పాల్గొన్నారు








# జన్మభూమి రుణం తీర్చుకోవాలన్న సంకల్పం అభినందనీయం

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం):తాళ్లూరు మండలం, గంగవరం గ్రామంలో ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సోమపుల్లయ్య పార్క్ వద్ద సోమపుల్లయ్య సన్స్ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ... గ్రామం బాగుంటే మనం బాగుంటాం. మన పెద్దలు బాగుంటే మనం బాగుంటాం అంటూ గ్రామాల రుణం తీర్చుకునేందుకు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు పేద ప్రజలు ఉండకూడదన్న లక్ష్యంతో గ్రామాలు పట్టణాల అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరిలో ఉన్న నైపుణ్యతను వెలిగి తీయాలని ఇప్పటికే పి - 4 అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అదే స్ఫూర్తితో జన్మభూమి రుణం తీర్చుకునేందుకు మీరు ముందుకు వచ్చి గ్రామంలో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు మెడికల్ క్యాంపులు నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల %వీ్రా% తాటికొండ శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, వివిధ హెూదాల్లో ఉన్నా టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు తదితరులు ఉన్నారు.



# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, (చైతన్యరథం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల అనంతరం ఈ పంపిణీ జరిగింది. మొత్తం 46 మందికి రూ.52,72,669లను చెక్కుల రూపంలో అందించారు. వైద్య ఖర్చులకు సంబంధించి సీఎం సహాయ నిధి ద్వారా చెక్కుల అందుకున్న లబ్దిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా రంజక పాలన అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. ఆయన సారధ్యంలో తామంతా ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.



# ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



















## నవభారత నిర్మాతకు వాడవాడలా జేజేలు

**అవుకులో...**

బనగానపల్లె: పట్టణం అవుకు మెట్ట సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికిమంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహానీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందన్నారు. అంబేద్కర్ గారి స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

**నందికొట్కూరులో...**

నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. కూటమి నాయకులు, దళిత సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**హిందూపురంలో..**

హిందూపూర్ : నియోజకవర్గం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి హిందూపూర్ పార్లమెంట్, శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజినప్ప, టీడీపీ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు.

**జమ్మలమడుగులో...**

జమ్మలమడుగు: నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ భూపేష్ సుబ్బరామి రెడ్డి ఆధ్వర్యంలో' జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ ఆవరణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గం ఎస్సీ సెల్, ఎమ్మార్పీఎస్, నాయకులు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెనుగొండలో...**

పెనుగొండ : పట్టణంలో మడకశిర రోడ్డులోని అంబేద్కర్ చిత్రపటానికి హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**పుట్టపర్తిలో....**

పుట్టపర్తి : కొత్తచెరువు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**రాప్తాడులో..**

రాప్తాడు: అనంతపురం రూరల్ మండలం, సోమలదొడ్డి గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నాయకులతో కలసి ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు, అనంతరం, సోమలదొడ్డి గ్రామంలో 60లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రారంభించారు.

**అనంతలో...**

అనంతపురము: జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. నగరంలోని జడ్పీ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జి. శ్రీధర్ చౌదరి, ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, మాజీ మేయర్ స్వరూప, ఏపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి. అదెన్న, ఏపి గాండ్ల సాధికార సమితి అధ్యక్షురాలు గాండ్ల విశాలాక్షి, ఏపి కురుబ సాధికార సమితి సభ్యులు కురుబ నారాయణస్వామి, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు సరిపుటి రమణ, పి. కృష్ణకుమార్, నారాయణస్వామి యాదవ్, జిల్లా నాయకులు పోతుల నరసింహులు, డిష్ ప్రకాష్, దళవాయి వెంకటనారాయణ, చర్లోపల్లి రామకృష్ణ, టైలర్ శీనా, నెట్టెం బాలకృష్ణ, మణికంటబాబు, తదితరులు పాల్గొన్నారు. నగర వీధుల్లో డప్పు కొడుతూ ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చారు.

**గుంతకల్లులో...**

గుంతకల్లు: గుంతకల్లు పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడ నారాయణ స్వామి హాజరయ్యారు. గుంతకల్లు పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, దళిత సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

**మడకశిరలో...**

మడకశిర: భారత రాజ్యాంగ నిర్మాత, మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్ సాబ్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మడకశిర అధ్యక్షుడు రాజు,క్లస్టర్ ఇంచార్జ్ నరేష్ కన్నా, కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్, నాగేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, యూనిట్ ఇంచార్జ ఈశ్వర్, తెలుగు యువత తిమ్మరాజు, మార్కెట్ బాబు, గంగాధర్, నాగరాజు,శంకర, రమేష్, లాయర్ మారుతి, రవి, నారాయణ,మంజునాథ్, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, డీలర్లు అన్ని అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో షేక్ ఆదిల్ జన్మదిన వేడుకలు

మంగళగిరి, (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం యర్రగొండపాలెంకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు షేక్ కరిముల్లా మనుమడు షేక్ ఆదిల్ జన్మదిన వేడుకలను పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతనితో బర్త్ డే కేక్ ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. వైద్య విద్యను అభ్యస్తున్న షేక్ అదిల్ భవిష్యత్తుల్లో మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేతలు టీడీ జనార్ధన్, మాజీ మండలి ఛైర్మన్, పొలిట్ బ్యూరో సభ్యులు ఏం.ఏ షరీఫ్, వర్ల రామయ్య, టీడీపీ నాయకులు వందనాదేవి, మౌలానా ముస్తాక్ అహ్మద్, పాతర్ల రమేష్, హాజీ హసన్ బాషాలు పాల్గొని అతన్ని ఆశీర్వదించి.. డాక్టర్ చదువుతున్న అతను సమాజానికి మంచి సేవ చేయాలని సూచించారు.





తాడిగడప మున్సిపాలిటీ కానూరులో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించి, పేదలకు బట్టల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, పాల్గొన్న కూటమి నాయకులు కార్యకర్తలు

# స్వార్థం కోసం వక్ఫ్ నిబంధనలు మార్చేసిన కాంగ్రెస్

## - ప్రధాని మోదీ ధ్వజం



హిస్సార్: కాంగ్రెస్ అధికారంలో ఉన్న కాలంలో రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని నిబంధలను ఇష్టానుసారం మార్చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని మోదీ మండిపడ్డారు. హరియాణాలోని హిస్సార్ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో సోమవారం ప్రధాని మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ జయంత్యుత్సవాన్ని స్మరించుకుంటూ, ఆయన పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు. తమ ప్రభుత్వ నిర్ణయాలు, విధానాలు బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఆశయాలకు అనుగుణంగా ఉంటున్నాయన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని పాతరేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు.

కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ నిబంధనలకు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఇష్టానుసారం మార్చేసిందని ధ్వజమెత్తారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని విమర్శించారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు.

ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వక్ఫ్ ఆస్తులను నిజాయితీగా ఉపయోగిస్తే ముస్లిం యువత బతకుతెరువు కోసం సైకిల్ పంక్చర్లు వేసుకోవాల్సి అవసరం లేదు. ఈ ఆస్తుల వల్ల కొందరు ల్యాండ్ మాఫియా మాత్రమే లబ్ధి పొందుతున్నారు. ఈ మాఫియా ముఠా.. దళితులు, వెనుకబడిన వర్గాలు, వితంతువుల భూములు లూటీ చేస్తున్నారు. వక్ఫ్ చట్టంలో మార్పుల తర్వాత పేదల భూముల లూటీలు ఆగిపోతాయి. కొత్త వక్ఫ్ చట్టంతో గిరిజనులకు చెందిన భూముల జోలికి వక్ఫ్ బోర్డు వెళ్లలేదు. పేద ముస్లింలు, పస్మాండ ముస్లింలు తమ హక్కులను పొందగలుతారు. ఇదే నిజమైన సామాజిక న్యాయం అని మోదీ అన్నారు.

పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానంసీ ఈ నెల 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్లోని ముర్షిదాబాద్లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మెహుల్ చోక్సీని భారత్ రప్పించే యత్నాలు

**- బెల్జియంలో అరెస్టయిన ఆర్థిక నేరస్థుడు**
**- పీఎన్‌బీకి రూ.13,500 కోట్ల మేర టోపీ**



న్యూఢిల్లీ: వజ్రాల వ్యాపారి, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌కు రప్పించేందుకు ఉన్న ఏ అవకాశాన్ని వదల కూడదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకొన్నట్లు సమాచారం. ఈ క్రమంలో చట్టపరంగా అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వాడుకోవాలని భావిస్తోంది. ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ ఓ ఆంగ్లవార్తా ఛానెల్ ఈ విషయాన్ని వెల్లడించింది. పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)ను రూ.13,500 కోట్ల మేర మోసం చేసిన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ బెల్జియంలో అరెస్టయిన సంగతి తెలిసిందే.

మెహుల్ చోక్సీ కదలికలపై భారత ఏజెన్సీలు కొన్ని నెలలుగా నిఘా పెట్టాయి. అతడికి సంబంధించిన సమాచారాన్ని ఇతర దేశాల ఏజెన్సీలతో పంచుకొన్నాయి. సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్లు (ఈడీ) గతేడాది చోక్సీ కదలికలను బెల్జియంలో గుర్తించాయి. దీంతో అక్కడి ఏజెన్సీలను అలర్ట్ చేశాయి. అతడి నేరాలకు సంబంధించిన కీలక పత్రాలు, సమాచారాన్ని బెల్జియం దర్యాప్తు బృందాలతో పంచుకొన్నాయి. ఈ సమయంలోనే అతడు స్విట్జర్లాండ్‌కు పారిపోయేందుకు ప్లాన్ వేస్తున్నట్లు గుర్తించిన బెల్జియం పోలీసులు ఈ నెల 12న అరెస్టు చేశారు.

దీనిపై కేంద్ర మంత్రి పంకజ్ చౌదరీ స్పందించారు. విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరస్థులను పట్టుకొస్తామని ప్రధాని మోదీ వాగ్దానం చేశారని, ఆ హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. పేదలను దోపిడీ చేసిన వాళ్లను మోదీ వదిలిపెట్టరని తెలిపారు. మెహుల్ చోక్సీని అరెస్టు చేయడం గొప్ప విజయమని అభివర్ణించారు. భారత దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు బెల్జియం అధికారిక వర్గాలు వెల్లడించాయి. గత శనివారమే చోక్సీని అరెస్టు చేయగా.. ప్రస్తుతం అతడు జైల్లోనే ఉన్నట్లు తెలుస్తోంది. అరెస్టు నేపథ్యంలో సీబీఐ, ఈడీ అధికారులు చోక్సీ అప్పగింతకు బెల్జియంను అభ్యర్థించనున్నాయి. ఇటీవలే 26/11 ముంబయి దాడుల కుట్రదారు తహవ్వుర్ రాణాను భారత్ అమెరికా నుంచి రప్పించిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ చోక్సీ అరెస్టుకు ప్రాధాన్యం సంతరించుకుంది.

భారత్- బెల్జియం మధ్య నేరగాళ్ల అప్పగింతకు సంబంధించిన ఒప్పందం ఉంది. దాని ప్రకారం.. నేరానికి పాల్పడిన పారిపోయిన వ్యక్తి తమ దేశంలో ఉంటే అప్పగించడానికి వీలు ఉంది. సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ శిక్ష విధించే నేరం, ఆర్థిక నేరాలు, మోసం, పన్నులు ఎగవేత, ఆదాయానికి సంబంధించిన నేరాలు కూడా ఈ ఒప్పందం కిందికి వస్తాయి. ప్రస్తుతం చోక్సీపై కుట్ర, మోసం, అవినీతి అభియోగాలు నమోదై ఉన్నాయి.

మరోవైపు చోక్సీకి చెందిన న్యాయవాద బృందం అతడిని భారత్‌కు తరలించకుండా తీవ్రంగా యత్నిస్తోంది. ఈ క్రమంలో భారత్‌కు న్యాయపరమైన సవాళ్లు ఎదురుకానున్నాయి. దీనికి తోడు అతడికి బ్లడ్ క్యాన్సర్ ఉండటంతో బెయిలుకు కూడా తీవ్రంగా ప్రయత్నించవచ్చు. మా క్లయింట్ పారిపోయే ప్రమాదం లేదు. అతడి ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. అతడు క్యాన్సర్‌కు చికిత్స పొందుతున్నాడని అతడి లాయర్ విజయ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఏదేమైనా అతడి అరెస్టుతో అప్పగింత ప్రక్రియకు మార్గం సుగమం అయింది. దీనికి సంబంధించిన పేపర్ వర్క్ జరుగుతోంది. ఈ క్రమంలో న్యాయస్థానాల్లో జరిగే పోరాటాల ఆధారంగా అతడు ఎంత వేగంగా భారత్‌కు వస్తాడనే అంశం ఆధారపడింది.

పంజాబ్ నేషనల్ బ్యాంకుకు దాదాపు రూ.13 వేల కోట్లకు పైగా మోసం చేశారని 2018లో ఆరోపణలు వెల్లువెత్తిన అనంతరం చోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోదీ (కేసులో మరో ప్రధాన నిందితుడు) దేశం విడిచి పారిపోయారు. చోక్సీ అంటిగ్వా -బార్బుడాకు వెళ్లగా.. నీరవ్ మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. ఛోక్సీ బెల్జియం పౌరసత్వం తీసుకున్నాడని గత నెల అక్కడి ప్రభుత్వం ధ్రువీకరించింది. ఆయన భార్య ప్రీతి చోక్సీ బెల్జియం పౌరురాలు కావడంతో అక్కడ ఉండటానికి ఎఫ్ రెసిడెన్సీ కార్డ్ పొందినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అక్కడ రెసిడెన్సీ కార్డు పొందేందుకు ఛోక్సీ తప్పుడు పత్రాలను సమర్పించినట్లు అధికారులు గుర్తించారు. అంతేకాదు.. అతడికి భారత్‌లో, అంటిగ్వాలో పౌరసత్వాలు ఉన్న విషయాన్ని కూడా దాచిపెట్టాడు.

# ప్రియాంకకు కీలక బాధ్యతలు

**- కాంగ్రెస్ పార్టీలో కసరత్తు**



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీలో ప్రియాంకా గాంధీకి కీలక బాధ్యతల అప్పగించేందుకు రంగం సిద్ధమవుతోంది.
పార్టీలోనూ పెద్దఎత్తున సంస్థాగత మార్పులకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇటీవల ముగిసిన సీడబ్ల్యూసీ సమావేశం, ఏఐసీసీ ప్లీనరీలో ఈ మేరకు చాలా స్పష్టమైన సందేశాలు ఇచ్చింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కీలక మార్పులకు కసరత్తు చేస్తోంది. పార్టీ కోసం పనిచేసే వాళ్లు ఉండొచ్చు, ఇష్టం లేని వాళ్లు రిటైర్ కావచ్చు..అంటూ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అహ్మదాబాద్ ప్లీనరీలో స్పష్టమైన హెచ్చరికలు సైతం చేశారు. పార్టీ సంస్థాగత మార్పుల్లో భాగంగా వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాకు ఎలాంటి బాధ్యతలు అప్పగించనున్నారనే దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. దీనిపై పార్టీ త్వరలోనే కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ అంతర్గత సమావేశాల్లో దీనిపై ప్రధానంగా చర్చ జరుగుతోందని, పార్టీ ఉపాధ్యక్ష పదవికి ప్రియాంకను ప్రమోట్ చేసే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రియాంక గాంధీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటికీ నిర్దిష్ట బాధ్యతలు లేవు. అయితే ఇటీవల జిల్లా అధ్యక్షులకు పార్టీలో కీలక పాత్ర ఉంటుందని ఖర్గే ప్రకటించారు. ఇందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించడం వెనుక ప్రియాంక గాంధీ కీలక పాత్ర పోషించారు. జిల్లా అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ కీలక అధికారాలు అప్పగించాలని నిర్ణయం గుజరాత్‌తోనే ప్రారంభిస్తోంది. జిల్లా స్థాయి నేతలకు అధికారుల ఇవ్వడం ద్వారా పార్టీ అట్టడుగు స్థాయి నుంచి బలపడుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ ప్రాజెక్టు గుజరాత్‌లో విజయవంతమైతే ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించాలనే ఆలోచన పార్టీ అధిష్ఠానం ఉంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ప్రియాంకకు కీలక బాధ్యతలు అప్పగించడంతో పాటు విస్తృతమైన సంస్థాగత మార్పులపై అధిష్ఠానం ముమ్మర కసరత్తు చేస్తోంది. పార్టీ అంతర్గత వ్యవస్థ, నిర్వహణా సామర్థ్యాన్ని పెంచుకోవాలని, తద్వారా పార్టీ మరింత సమర్ధవంతంగా పనిచేసి భవిష్యత్ సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోగలుగుతుందని అధిష్ఠానం భావిస్తోంది. ప్రియాంక గాంధీకి ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనే దానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోనప్పటికీ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి దిశానిర్దేశం చేయడంలో ప్రియాంక కీలకంగా వ్యవహరించనున్నట్టు చెబుతున్నారు.

# రూ. 1800 కోట్ల విలువైన డ్రగ్స్ సముద్రంలో పడేసిన స్మగ్లర్లు

**- స్వాధీనం చేసుకున్న భద్రతా దళాలు**



అహ్మదాబాద్: దేశంలోకి భారీ స్థాయిలో మాదకద్రవ్యాలను అక్రమంగా తరలించేందుకు స్మగర్లు చేసిన ప్రయత్నాలను తీర గస్తీదళం భగ్నం చేసింది. భద్రతా దళాలను గమనించి.. అరేబియా సముద్రంలోకి స్మగర్లు విసిరేసిన రూ.1800 కోట్ల విలువైన డ్రగ్స్‌ను కోస్ట్ గార్డ్, గుజరాత్ యాంటీ-టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) స్వాధీనం చేసుకుంది. అరేబియా సముద్రంలో భారత సముద్ర జలాల సరిహద్దు వద్ద ఈ నెల 13 తెల్లవారు జామున తీర గస్తీదళం, ఏటీఎస్ సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే ఓ బోటు కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతో దాని దగ్గరకు వెళ్లాయి. కోస్ట్ గార్డ్ నౌకను చూడగానే బోటులోని స్మగర్లు తమ వద్ద ఉన్న సరకును సముద్రంలో పడేసి పారిపోయారు. కోస్ట్ గార్డ్, ఏటీఎస్ సిబ్బంది సముద్రంలోకి దిగి సరకును పట్టుకున్నారు. అందులో 300 కిలోలకు పైగా నిషేధిత మెథాంపేటమిన్ అనే మాదకద్రవ్యాలు ఉన్నట్లు తెలిపారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో రూ.1800కోట్ల పైనే ఉంటుందని పేర్కొన్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం స్వాధీనం చేసుకున్న ఆ డ్రగ్స్‌ను ఏటీఎస్‌కు అప్పగించినట్లు తీర గస్తీదళం ఓ ప్రకటనలో వెల్లడించింది.

# అయోధ్య రామాలయ ట్రస్టుకు బెదిరింపు

లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయ ట్రస్టుకు ఈమెయిల్ బెదిరింపు వచ్చింది. రామాలయం భద్రతకు సంబంధించి బెదిరింపులు వచ్చినట్టు పోలీసు సీనియర్ అధికారి ఒకరు సోమవారం తెలిపారు. దీనిపై పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. ఆదివారం రాత్రి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీనికి సంబంధించి ఎక్కువ వివరాలను పోలీసులు వెల్లడించనప్పటికీ, తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తి ఆంగ్లంలో మెయిల్ చేసినట్టు వారు గుర్తించారు. కాగా, బెదిరింపు ఈ మెయిల్‌పై రామాలయం ట్రస్టు కానీ, భద్రతా అధికారులు కానీ ఇంతవరకూ ఎలాంటి అధికారిక సమాచారం వెల్లడించలేదు. అయోధ్య రామాలయాన్ని 2024లో 13.5 కోట్ల మంది దర్శించారు. తాజ్ మహల్ సందర్శకులను దాటి ఈ రికార్డును అయోధ్య రామాలయం సొంతం చేసుకుంది.

# ఎగుమతులకు చైనా బ్రేక్

## - సంకటంలో పడనున్న అమెరికా



అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్రమైంది. అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతో పశ్చిమ దేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్ల కంపెనీలకు సమస్యలు ఎదురుకానున్నాయి. ఎగుమతులకు సంబంధించిన చైనా ప్రభుత్వం నిబంధనలు తయారు చేస్తోంది. అప్పటివరకు చైనా పోర్టులనుంచి మాగ్నెట్ల ఎగుమతులను నిలిపివేశారు. ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ కథనంలో పేర్కొంది. ఈ నిబంధనలు అమల్లోకి వస్తే కొన్ని కంపెనీలకు శాశ్వతంగా వీటి సరఫరా నిలిచిపోనుంది.

**చైనానుంచి దిగుమతులే కీలకం..**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదలు పెట్టిన వాణిజ్యయుద్ధానికి ప్రతి స్పందనగానే కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90శాతం చైనానుంచే వెళుతున్నాయి. ఏప్రిల్ 2 నుంచి బీజింగ్ వీటి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. అప్పటికే చైనా ఉత్పత్తులపై 54శాతం టారిఫ్‌లను ట్రంప్ విధించారు. వీటినికాకుండా పర్మినెంట్ మాగ్నెట్లు, ఇతర ఉత్పత్తులను కూడా నిలిపేశారు. ఈ లోటును భర్తీ చేసుకోవడం అగ్రరాజ్యానికి ఇబ్బందికరంగా మారనుంది. అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు మరింత ముదిరితే ఇలాంటి చర్యలు చేపడతామని బీజింగ్ ఎప్పటి నుంచో హెచ్చరిస్తోంది.

**ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలపై..**

చైనా తాజాగా చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా వరకే పరిమితం కాదు. అన్ని దేశాలపై ఉండనుంది. కీలక ఖనిజాల మైనింగ్, ప్రాసెసింగ్‌లో చైనా తనకున్న శక్తిని ఆయుధంగా వాడుతోంది. దీంతోపాటు ఎక్స్‌పోర్టు లైసెన్సును పరిమితం చేసే అవకాశాలు ఉన్నాయి. అమెరికాలోని లాకోడ్మార్టిన్, టెస్లా, యాపిల్‌వంటి సంస్థలు చాలా ముడిపదార్థాల కోసం బీజింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్ ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం ఇవి సరిపోవు.

# అది భయంకరమైన చర్య

**ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడిని ఖండించిన ట్రంప్**



ఉక్రెయిన్‌పై రష్యా చేసిన క్షిపణి దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ఖండించారు. ఇది చాలా భయంకరమైన చర్య అని.. అసలు యుద్ధమే ఓ భయంకరమైన విషయమని అన్నారు. పుతిన్ తప్పు చేస్తున్నాడని తాను ఇప్పటికే చెప్పినప్పటికీ ఈ దాడులు మరింత దారుణమన్నారు. దాడులపై అమెరికా జాతీయ భద్రతా మండలి స్పందిస్తూ.. ఇలాంటి విధ్వంసం జరుగుతుంది కాబట్టే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడానికి ట్రంప్ తీవ్రంగా కృషి చేస్తున్నారని పేర్కొంది. యుద్ధంవల్ల ఎటువంటి నష్టాలు కలుగుతాయో ఈ దాడులవల్ల మరోసారి నిరూపితమైందని తెలిపింది.

కాగా యుద్ధాన్ని ముగించడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్లడానికి అమెరికా అధ్యక్ష రాయబారి స్టీవ్ విట్కాఫ్ రష్యాకు వెళ్లిన రెండు రోజుల అనంతరం దాడులు జరగడం గమనార్హం. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సౌదీ వేదికగా రష్యాతో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉక్రెయిన్ అంగీకరించగా.. మాస్కో కూడా సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. అయినప్పటికీ దాడులను కొనసాగిస్తోంది. ఇప్పటికే ఈ విషయంపై ట్రంప్ మండిపడ్డారు. కీవ్‌తో కాల్పుల విరమణ అంశాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ కావాలనే సాగదీస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. వాషింగ్టన్ మధ్యవర్తిత్వాన్ని మాస్కో తారుమారు చేస్తోందని ఆరోపించారు. ఆదివారం ఉక్రెయిన్‌లోని సుమీ నగరంపై మాస్కో బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడిలో 34మంది మృతి చెందారు. 117 మంది క్షతగాత్రులయ్యారు. క్రైస్తవులు పర్వదినంగా జరుపుకొనే 'పామ్ సండే' రోజునే దాడి జరగడం గమనార్హం.

# ఈ యుద్ధంలో విజేతలుండరు

**అమెరికాతో ట్రేడ్‌వార్‌పై జిన్ పింగ్ వ్యాఖ్య**



అమెరికా-చైనా మధ్య తీవ్రస్థాయిలో వాణిజ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ తరుణంలో చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ పొరుగుదేశాల స్నేహం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. దానిలో భాగంగా తాజాగా ఆగ్నేయాసియా దేశాల పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా రాసిన ఎడిటోరియల్‌లో కీలక వ్యాఖ్యలు ప్రస్తావించారు. "వాణిజ్య యుద్ధం, సుంకాల యుద్ధంలో విజేతలు ఉండరు" అని పేర్కొన్నారు. చైనా వస్తువులపై అమెరికా సుంకాలు 145 శాతం కాగా.. డ్రాగన్ అంతే దూకుడు ప్రదర్శించింది. అమెరికా వస్తువులపై 125 శాతం సుంకాలు విధించింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరుగుతోన్న ఈ ట్రేడ్ వార్ ఎక్కడివరకు వెళ్తుందోనన్న ఆందోళన నెలకొంది. ట్రంప్ టారిఫ్‌లపై చైనా ప్రతిఘటించడంతో అమెరికాలో ఇతర దేశాల వస్తువులతో పోలిస్తే.. చైనా దిగుమతి వస్తువుల రేట్లు చాలా ఎక్కువగా ఉండనున్నాయి. ప్రతిఘటించని దేశాలకు 90 రోజుల విరామం ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో పొరుగుదేశాలతో జట్టు కట్టేందుకు చైనా సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే జిన్ పింగ్ వియత్నాం వెళ్లారు. తర్వాత మలేసియా, కంబోడియా దేశాల్లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 18 వరకు పర్యటన కొనసాగనుంది. ఈనేపథ్యంలో జిన్ పింగ్ రాసిన ఒక ఎడిటోరియల్ వియత్నాం, చైనా మీడియాలో ప్రచురితమైంది. "మన రెండు దేశాలు స్థిరమైన ప్రపంచ పారిశ్రామిక వ్యవస్థను, సరఫరా గొలుసులను, అంతర్జాతీయంగా సహకార వాతావరణాన్ని కాపాడుకోవాలి. వాణిజ్య యుద్ధంలో విజేతలు ఎవరూ ఉండరు" అని పేర్కొన్నారు.

# అత్యాధునిక యుద్ధనౌక తయారీలో ఉ.కొరియా తలమునకలు

ఉత్తర కొరియా నౌకాదళం ఓ అతిపెద్ద నౌకను తయారుచేసే పనిలో తలమునకలైంది. ఈ విషయాన్ని మాక్సర్ టెక్నాలజీస్, ప్లానెట్ ఉపగ్రహాలు పసిగట్టాయి. ప్రస్తుతం ఆ దేశ నౌకాదళంలో ఉన్న వార్‌షిప్‌కంటే ఈ కొత్తది దాదాపు రెండింతలు ఉండనుంది. ప్రస్తుతం ఆ యుద్ధ నౌకపై ఆయుధ, అంతర్గత వ్యవస్థలను నిర్మిస్తున్నారు. దీని పనులు ఆ దేశ ఉత్తరతీరంలో జరుగుతున్నాయి. డిజైన్ ఆధారంగా బహుశా ఇది గైడెడ్ మిసైల్ ఫ్రిగెట్ కావచ్చొని చెబుతున్నారు. ఇది వర్టికల్ లాంచ్ ట్యూబ్ల ద్వారా క్షిపణలను మోసుకెళ్లనుంది. దీని పొడవు సుమారు 140 మీటర్లుగా అంచనా వేశారు. కిమ్ అధికారం చేపట్టాక సైనిక దళాలను అత్యంత వేగంగా ఆధునికీకరిస్తున్నారు. అమెరికాకు చేరేస్థాయి ఖండాంతర క్షిపణులను ఇప్పటికే ఉత్తర కొరియా సమకూర్చుకొంది. ఈ ఆయుధాల తయారీకి అవసరమైన టెక్నాలజీ, పరికరాలను ఎవరూ ఉత్తరకొరియాకు విక్రయించకుండా ఐరాస ఆంక్షలు విధించింది. రష్యాతో మంచి సంబంధాలు ఉండటంతో ఆంక్షల ప్రభావం లేకుండా చూసుకొంది. ఆ ఫ్రిగెట్ నిర్మాణానికి అవసరమైన టెక్నాలజీ మాస్కోనుంచి అంది ఉంటుందని దక్షిణ కొరియా నిపుణులు చెబుతున్నారు. కాకపోతే టెక్నాలజీ పరంగా ఈ నౌక బలహీనంగా ఉండొచ్చని అమెరికా నిపుణులు చెబుతున్నారు. కమ్యూనికేషన్లు, అకోస్టిక్ సెన్సర్లు, ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించినవి తయారుచేయడం సవాళ్లతో కూడుకున్న పనిగా పేర్కొంటున్నారు.



**అమెరికా సంబంధం**

# అంత ఈజీ కాదిక..!

అమెరికా వరుడు లేదా వధువును చేసుకొని.. అక్కడికి వెళ్లాలని ఆశించేవారికి ఇకపై అగ్రరాజ్యంలో కష్టాలు మొదలుకానున్నాయి. ఆ దేశ పౌరుడు లేదా గ్రీన్ కార్డుదారుడిని ఈ మధ్యకాలంలో పెళ్లి చేసుకొన్నవారు అంత తేలిగ్గా తమ జీవిత భాగస్వామి దగ్గరకు వెళ్లలేని పరిస్థితి తలెత్తుతోంది. గతంలోలా తేలిగ్గా ఉండే ఇంటర్వ్యూలు, అనుమతుల సమయం ముగిసిపోయింది. అక్రమ వలసలపై దృష్టి పెట్టిన ట్రంప్ సర్కారు.. ప్రతి కేసును సునిశితంగా పరిశీలించాలని నిర్ణయించింది. దీనికితోడు వెయిటింగ్ పీరియడ్ ఉండనే ఉంది. అమెరికా పౌరుడి జీవిత భాగస్వామి భారత్‌లో ఉంటే.. స్థానిక కాన్సులేట్ అధికారుల ఇంటర్వ్యూను వారు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇది కఠినంగానే ఉండనుంది. అదే ఇప్పటికే భాగస్వామి కూడా అమెరికా హెచ్-1బీ వర్క్ వీసాపై ఉంటే మాత్రం గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చు. అప్పుడు అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ అధికారుల ఇంటర్వ్యూను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అమెరికా పౌరులు తమ జీవిత భాగస్వాములకు స్పాన్సర్ చేస్తున్న వీసాను పొందాలంటే ఫామ్ ఐ-130 అనుమతి పొందడానికి 14 నెలల సమయం పట్టొచ్చు. ఆ తర్వాత 3.5 నెలలకు ఇంటర్వ్యూ పూర్తయ్యే అవకాశాలున్నాయి. ఈ మొత్తం ప్రక్రియంతా ముగియడానికి 17-20 నెలల సమయం తీసుకోవచ్చు.

ఇక గ్రీన్‌కార్డుదారులు తమ జీవిత భాగస్వాములకు స్పాన్సర్ చేసే వీసాకు సంబంధించి చాలా జాప్యం నెలకొంది. ఎఫ్ 2 గ్రీన్‌కార్డు కేటగిరీలో భారీగా బ్యాక్‌లాగ్ ఉంది. ప్రస్తుతం 2022 జనవరి 1న దరఖాస్తు చేసుకొన్నవారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అంటే దాదాపు 3ఏళ్లనాటి అప్లికేషన్లను ముందు చూస్తారు. ప్రస్తుతం దరఖాస్తు చేసుకొంటే మరో 3 నుంచి 4 ఏళ్లు పట్టొచ్చు. ఈనేపథ్యంలో దరఖాస్తుదారులు వీలైనంత వేగంగా పేపర్ వర్క్ పూర్తి చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ఇంటర్వ్యూలో కఠిన ప్రశ్నలకు సిద్ధపడాలని చెబుతున్నారు. ఇటీవల కాలంలో పెళ్లిళ్లకు సంబంధించి మరిన్ని ఆధారాలను అమెరికా అధికారులు కోరుతున్నట్టు ఇమ్మిగ్రేషన్ అధికారి అశ్విన్ శర్మ వెల్లడించారు.

# నిప్పుతో చెలగాటాలొద్దు

**యూనస్‌కు షేక్ హసీనా తీవ్ర హెచ్చరిక**



బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్ చర్యలను మాజీ ప్రధాని షేక్ హసీనా దుయ్యబట్టారు. నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్నే దహించి వేస్తుందని హెచ్చరించారు. అధికార దాహంతో విదేశీయులతో కలిసి దేశ పతనానికి యత్నించారని తీవ్ర ఆరోపణలు చేశారు. బంగ్లాలోని తన మద్దతుదారులను ఉద్దేశించి హసీనా వర్చువల్‌గా మాట్లాడారు. ఈసందర్భంగా యూనస్‌ను స్వార్థపూరిత రుణదాత అని దుయ్యబట్టారు. "బంగ్లాదేశ్ స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించి అన్ని గుర్తులను చెరిపేస్తున్నారు. స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు. వారికి గుర్తుగా అన్ని జిల్లాల్లో నిర్మించిన భవనాలను తగలబెడుతున్నారు. ఈ చర్యలను యూనస్ సమర్థించుకుంటున్నారా..? మీరు నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్ని దహించివేస్తుంది. ఆ వడ్డీ వ్యాపారి, అధికార, ధనదాహం కలిగిన స్వార్థపరుడు విదేశీయులతో కలిసి కుట్ర పన్నాడు. దేశాన్ని నాశనం చేయడానికి విదేశీ సంపదను ఉపయోగించాడు. అక్కడి రాజకీయ పార్టీలు అవామీ లీగ్ నాయకులపై దారుణాలకు ఒడిగడుతున్నాయి" అని మండిపడ్డారు. గతంలో కూడా ఆమె ఈతరహా వ్యాఖ్యలు చేశారు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని అన్నారు. త్వరలో బంగ్లాకు తిరిగి వస్తానని అన్నారు. ఇదిలాఉంటే.. హసీనాపై అక్కడి న్యాయస్థానం మరోసారి అరెస్టు వారెంట్ జారీ చేసింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకున్నారంటూ హసీనాతో పాటు ఆమె సోదరి రెహానా, మరికొందరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదివారం అరెస్టు వారెంట్ జారీ అయింది.

# చెన్నై వరుస ఓటములకు బ్రేక్

## - లక్నోపై 5 వికెట్లతో విజయం

ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తమ పరాజయాల పరంపరకు బ్రేక్ వేసింది. వరుసగా ఐదు పరాజయాల తర్వాత రెండో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో సోమవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ(11 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 25 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెన్నై సూపర్ కింగ్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 166 పరుగులు చేసింది. రిషభ్ పంత్(49 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిచెల్ మార్ష్(25 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30), అబ్దుల్ సమద్(11 బంతుల్లో 2 సిక్స్‌లతో 20) కీలక ఇన్నింగ్స్ ఆడారు. చెన్నై బౌలర్లలో రవీంద్ర జడేజా(2/24), మతీష పతీరణ(2/45) రెండేసి వికెట్లు తీయగా.. ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్ చెరో వికెట్ పడగొట్టారు.

అనంతరం చెన్నై సూపర్ కింగ్స్ 19.3 ఓవర్లలో 5 వికెట్లకు 168 పరుగులు చేసి గెలుపొందింది. ధోనీతో పాటు శివమ్ దూబే(37 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43 నాటౌట్), రచిన్ రవీంద్ర(22 బంతుల్లో 5 ఫోర్లతో 37), అరంగేట్ర ప్లేయర్ షేక్ రషీద్(19 బంతుల్లో 6 ఫోర్లతో 27) రాణించారు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో రవి బిష్ణోయ్(2/18) రెండు వికెట్లు తీయగా.. దిగ్వేష్ రతి, ఆవేశ్ ఖాన్, ఎయిడెన్ మార్క్‌రమ్ తలో వికెట్ తీసారు. సీఎస్‌కే ఓటమి ఖాయమనుకున్న పరిస్థితుల్లో ధోనీ దూకుడుగా ఆడి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

**చెలరేగిన తెలుగోడు..**

లక్ష్యఛేదనలో సీఎస్‌కేకు ఓపెనర్లు షేక్ రషీద్, రచిన్ రవీంద్ర శుభారంభం అందించారు. అరంగేట్ర ప్లేయర్ షేక్ రషీద్ దూకుడుగా



ఆడాడు. 6 బౌండరీలతో వేగంగా పరుగులు రాబట్టాడు. అయితే అతన్ని ఆవేష్ ఖాన్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చడంతో తొలి వికెట్‌కు నమోదైన 52 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి రాహుల్ త్రిపాఠి రాగా.. నిలకడగా ఆడుతున్న రచిన్ రవీంద్రను ఎయిడెన్ మార్క్‌రమ్ ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వరుస విరామాల్లో చెన్నై సూపర్ కింగ్స్ వికెట్లు కోల్పోయింది.

**తడబడ్డ మిడిలార్డర్..**

రాహుల్ త్రిపాఠి(9)ని రవి బిష్ణోయ్ రిటర్న్ క్యాచ్‌గా ఔట్ చేయగా.. రవీంద్ర జడేజా(7) రవి బిష్ణోయ్ పెవిలియన్ చేర్చాడు. లక్నో బౌలర్లు కట్టడిగా బౌలింగ్ చేయడంతో శివమ్ దూబే ఎక్కువ డాట్ బాల్స్ ఆడాడు. దాంతో ఒత్తిడికి గురైన విజయ్ శంకర్(9) భారీ షాట్ ఆడబోయి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో చెన్నై 111 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది.

**మలుపు తిప్పిన ధోనీ..**

క్రీజులోకి వచ్చిన ధోనీ.. ఆవేశ్ ఖాన్ వేసిన 16వ ఓవర్‌లో వరుసగా రెండు బౌండరీలు బాది జోరు కనబర్చాడు. శార్దూల్ వేసిన మరుసటి ఓవర్‌లో శివమ్ దూబే ఓ బౌండరీ బాదగా.. ధోనీ సిక్సర్ కొట్టాడు. ఆవేశ్ ఖాన్ వేసిన 18వ ఓవర్‌లో ధోనీ ఫోర్ కొట్టగా దూబే మూడు బాల్స్‌ను డాట్ చేశాడు. కానీ శార్దూల్ ఠాకూర్ వేసిన 19వ ఓవర్‌లో శివమ్ దూబే వరుసగా 4, 6 బాదగా.. ధోనీ ఇచ్చిన క్యాచ్‌ను రవి బిష్ణోయ్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో ధోనీ ఆఖరి బంతిని బౌండరీకి తరలించి సీఎస్‌కే విజయాన్ని ఖాయం చేశాడు. ఆఖరి ఓవర్‌లో చెన్నై విజయానికి 5 పరుగులు అవసర మవ్వగా.. శివమ్ దూబే బౌండరీ బాది విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

# నా ఇన్నింగ్స్‌కు విలువే లేదు: కరుణ్ నాయర్

కరుణ్ నాయర్ ఐపీఎల్ పునరాగమనం ఘనంగా జరిగింది. బ్యాటింగ్‌పరంగా అద్భుతంగా ఆడాడు. అయితే, తాను ప్రాతినిధ్యం వహించిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓటమి ఎదురుకావడం నిరాశపరిచిందని కరుణ్ వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబయితో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ 12 పరుగుల తేడాతో ఓడిపోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన కరుణ్ నాయర్ 40 బంతుల్లో 89 పరుగులు చేశాడు. అయితే, ఆఖర్లో వరుసగా మూడు రనౌట్లు కావడంతో ఢిల్లీ పరాజయం చవిచూసింది. తన ప్రదర్శనపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు కరుణ్ నాయర్ సూపర్ సమాధానం ఇచ్చాడు.



"నా ఇన్నింగ్స్‌పై మాట్లాడటానికి ఏమీ లేదు. ఇప్పుడు పెద్ద ప్రయోజనమూ లేదు. మంచి ఆటతీరే ప్రదర్శించా. కానీ, నా టీమ్ ఓడిపోయింది. కాబట్టి, ఆ ఇన్నింగ్స్‌కు విలువే లేదు. విజయం సాధించనప్పుడు ఎంత గొప్ప ఇన్నింగ్స్ అయినా వాల్యూ ఉండదు. ఈ సీజన్ కు ముందు నేను ఐపీఎల్ లో ఆడతాననే నమ్మకంతోనే ఉన్నా. ఎప్పుడు అవకాశం వచ్చినా నిరూపించుకొనేందుకు సిద్ధంగానే ఉన్నా. మనసులో మాత్రం క్రీజ్‌లోకి వెళ్లాక అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించాలని భావించా. ఇన్నింగ్స్‌ను వేగవంతం చేయడానికి కొన్ని బంతులు తీసుకున్నా. పవర్ ప్లేలో దూకుడుగా ఆడాల్సి ఉంటుంది. నేను మామూలుగా ఆడే షాట్లనే కొట్టా. నాకు అన్నీ కలిసొచ్చాయి. నా బ్యాటింగ్ పరంగా సంతోషంగానే ఉన్నా. మా జట్టు విజయం సాధించి ఉంటే ఇంకా బాగుండేది" అని కరుణ్ వెల్లడించాడు.

**ఫాఫ్ లేని లోటు..**

"పవర్ ప్లేలో ఫాఫ్ డుప్లెసిస్ డేంజరస్ బ్యాటర్. అతడు లేని లోటును పూరించాల్సిన బాధ్యత నాది. బెంచ్లో ఉన్న ఆటగాళ్లంతా తమ అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉన్నారని తెలుసు. అందుకే మెంటల్లీ నేను కూడా నా ఛాన్స్ కోసం సిద్ధంగానే ఉన్నా. తుది జట్టు ఎంపిక ఎప్పుడూ కఠినమే. ఆ విషయంలో మేనేజ్‌మెంట్ ఏం నిర్ణయం తీసుకున్నా గౌరవిస్తా. నా సన్నద్ధతను ఎప్పుడూ కొనసాగిస్తూనే ఉంటా. అవకాశం వచ్చినప్పుడు అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తా" అని వెల్లడించాడు.

# పంజాబ్ కింగ్స్‌కు షాక్!

## - గాయంతో ఫెర్గూసన్ సీజన్ మొత్తానికి దూరం ?

సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఎదురైన అనూహ్య ఓటమితో బాధలో ఉన్న పంజాబ్ కింగ్స్‌కు మరో బిగ్ షాక్ తగలనుంది. ఆ జట్టు స్టార్ పేసర్ లాకీ ఫెర్గూసన్ గాయంతో ఐపీఎల్ 2025 సీజన్ మొత్తాని దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత శనివారం ఉప్పల్ మైదానం వేదికగా జరిగిన మ్యాచ్‌లో లాకీ ఫెర్గూసన్ రెండు బంతులు మాత్రమే బౌలింగ్ చేసి తీవ్రమైన కాలి నొప్పితో మైదానం వీడాడు. ఎడమ తొడ భాగాన్ని చేతితో పట్టుకొని కనిపించాడు. అతని తొడ కండరాల్లో గాయమైనట్లు తెలుస్తోంది.

అతని గైర్హాజరీ పంజాబ్ కింగ్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. ఫెర్గూసన్ గైర్హాజరీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 246 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి విజయాన్నందుకుంది. లాకీ ఫెర్గూసన్ గాయంతో దూరమవ్వడం తమ విజయవకాశాలను దెబ్బతీసిందని పంజాబ్ కింగ్స్



కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మ్యాచ్ అనంతరం తెలిపాడు. అవసరమైనప్పుడల్లా వికెట్ తీసే బౌలరని చెప్పుకొచ్చాడు.

కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో ముల్లన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్ మంగళవారం తమ తదుపరి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో సోమవారం మీడియాతో మాట్లాడిన పంజాబ్ కింగ్స్ బౌలింగ్ కోచ్ జేమ్స్ హోప్స్.. లాకీ ఫెర్గూసన్ గాయం తీవ్రత ఎక్కువగా ఉందని, విశ్రాంతి అవసరమని చెప్పాడు. అతను టోర్నీ ముగిసే సమయానికి కూడా తిరిగి వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని చెప్పాడు.

ఈ సీజన్‌లో ఫెర్గూసన్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. 4 మ్యాచ్‌ల్లో 5 వికెట్లు తీసాడు. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో పంజాబ్‌కు కీలక బౌలర్‌గా మారాడు. అతని గైర్హాజరీ పంజాబ్ కింగ్స్‌కు తీవ్ర నష్టం చేయనుంది. అతని స్థానంలో పంజాబ్ కింగ్స్ ఎవరినీ తీసుకుంటుందో చూడాలి. అయితే ఫెర్గూసన్ దూరమవ్వడంపై పంజాబ్ కింగ్స్ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

## నా కూతురే నాకు స్ఫూర్తి



విజయానికి ఆఖరి 9 బంతుల్లో మరో 15 పరుగులు అవసరం. దీంతో ముంబయి ఇండియన్స్ పై ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ దే విజయం అని అంతా అనుకున్నారు. కానీ ఒక్కసారిగా కథ మారిపోయింది. గెలుపు ముంగిట ఉన్న ఢిల్లీకి రనౌట్లు కొంప ముంచాయి. వరుసగా మూడు బంతుల్లో ముగ్గురు బ్యాటర్లు రనౌట్ అవ్వడంతో ఢిల్లీ కథ ముగిసి.. ముంబయి విజయం సాధించింది.

అయితే ఈ విజయంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన కర్ణ్ శర్మ కూడా (3/36) అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్‌ను ముంబయి వైపునకు తిప్పాడు. ముంబయి ఇండియన్స్.. 13వ ఓవర్ ముగిసిన తర్వాత బంతిని మార్చి బౌలింగ్ కు దిగింది. అయితే ఆ బంతికి మంచి గ్రిప్ దొరకడం వల్ల, కర్ణ్ శర్మకు అది అనుకూలంగా మారింది.

దీంతో ఆ తర్వాతి ఓవర్‌లోనే కర్ణ్.. ట్రిస్టన్ స్టబ్స్‌ను ఔట్ చేశాడు. అనంతరం వెంటనే కేఎల్ రాహుల్ ను కూడా పెవిలియన్ పంపి మ్యాచును ముంబై వైపునకు టర్న్ చేశాడు. అప్పటికే ముందుగా కర్ణ్.. అభిషేక్ పోరెల్ వికెట్ కూడా పడగొట్టాడు. దీంతో అతడు మూడు వికెట్లు పడగొట్టి ముంబయి విజయంలో కీలకంగా వ్యవహరించాడు.

మ్యాచ్ విజయం అనంతరం కర్ణ్ మాట్లాడుతూ.. "నా కష్టం ఫలించినందుకు చాలా సంతోషంగా ఉంది. అవకాశం వచ్చినప్పుడల్లా నా వంతు కృషి చేయాలని కోరుకుంటాను. ఇది పెద్ద టోర్నమెంట్. కేవలం 12 మంది మాత్రమే ఆడగలరు. నేను నా ప్రాక్టీస్ పై మాత్రమే దృష్టి పెట్టగలను. మిగిలినవి నా చేతుల్లో లేవు. కేఎల్ రాహుల్ వికెట్ నా ఫేవరెట్. ఆ సమయంలో ఆ క్యాచ్ ఎంతో కీలకమైంది. అవకాశం వచ్చినప్పుడు బాగా ఆడాలని, జట్టు గెలవాలని నేను ఎంతో ప్రార్థిస్తాను. మొదటి ఇన్నింగ్స్‌లో మంచు లేదు, బంతిని మార్చడం వల్ల మాకు కొంత ఎక్కువ గ్రిప్ లభించింది. అది మంచి విషయం." అని కర్ణ్ చెప్పుకొచ్చాడు.

**తన కోసమే ఇదంతా..**

కర్ణ్ శర్మ.. తన చిన్నారి కూతురు కోసమే ఆడుతున్నట్లు చెప్పాడు. ఆ చిన్నారే తన స్ఫూర్తి అని చెప్పుకొచ్చాడు. "నా కూతురు వయసు 9 సంవత్సరాలు, ఆమెనే నాకు స్ఫూర్తి. ఆమెను చూసే బాగా ఆడాలని, ఆమె కోసం మ్యాచ్‌లు గెలవాలని నాకు ప్రేరణ వస్తుంది." అని కర్ణ్ శర్మ పేర్కొన్నాడు.

# బాలీవుడ్ కథలో పృథ్వీరాజ్

నటుడిగా, దర్శకుడిగా వరుస సినిమాలతో అలరిస్తున్నారు పృథ్వీరాజ్ సుకుమారన్. ఇటీవలే 'ఎల్2'తో దర్శకుడిగా హిట్‌ను సొంతం చేసుకున్న ఆయన.. ఇప్పుడు హీరోగా మరో ప్రాజెక్ట్‌ను ఓకే చేశారు. వాస్తవ సంఘటనల ఆధారంగా మేఘనా గుల్జార్.. 'దైరా' అనే సినిమాను రూపొందించనన్నారు. ఇందులో ప్రధాన పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ఆయన సరసన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ నటించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మొదట ఈ చిత్రంలో ఆయుష్మాన్ ఖురానా, సిద్ధార్థ్ మల్హోత్రా నటించనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా నటీనటుల వివరాలు వెల్లడించడంతో వీటికి చెక్ పడింది.

ఇందులో పృథ్వీరాజ్ పోలీసుగా శక్తిమంతమైన పాత్రలో కనిపించున్నారు. హీరోయిన్ పాత్ర కూడా సినిమాలో కీలకం కానుందని సమాచారం. దీనిపై పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. స్క్రిప్ట్ వినగానే ఆసక్తిగా అనిపించిందని తెలిపారు. ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే పాత్ర అని చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌పై కరీనా కూడా ఆనందం వ్యక్తంచేశారు. "నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఏళ్లు అయిన సందర్భంగా ఈ సినిమాలో



నటిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. మేఘనా గుల్జార్ వర్కుకు నేను అభిమానిని. ఆమె దర్శకత్వంలో నటించాలనేది నా కల. దీని షూటింగ్ ఎప్పుడు ప్రారంభిస్తారా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని అన్నారు.

## బ్లో అప్



పాయల్ రాజ్‌పుత్

## టు షేడ్స్‌లో అఖిల్!

హీరో అఖిల్ ప్రస్తుతం 'లెనిన్' ప్రాజెక్టుని దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి(నందు) డైరెక్షన్‌లో చేస్తున్నాడు. సినిమాకు సంబంధించిన టైటి ల్ గ్లింప్స్‌రిలీజై...ఆసక్తిని రేకెత్తించా రు. అయితే,సినిమాలో అఖిల్ పాత్ర గురించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వినిపిస్తోంది. అఖిల్ క్యారెక్టర్‌లో రెండు షేడ్స్ ఉంటాయని.. ఈ షేడ్స్ పాయింట్ ఆఫ్ వ్యూలోనే ఇంటర్వెల్ ట్విస్ట్ ఉంటుందని అంటున్నారు. సినిమా.. రాయల సీమ బ్యాక్ డ్రాప్ తో చిత్తూరు నేపథ్యంలో తెరకెక్కుతుంది. అఖిల్ మాడ్యులేషన్‌కూడా పూర్తిగా చిత్తూరు యాసలోనే ఉండబోతుంది.ఇక అందాల భామ శ్రీలీల హీరోయిన్‌గా నటించనుందట. సితార ఎంటర్‌టైన్ మెంట్స్, అన్న పూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా సినిమాని నిర్మిస్తున్నాయి.

## కథాస్థాయినిబట్టే సినిమా...

'ఓదెల 2' థ్రిల్లర్‌తో నటిగా తనలోని కొత్త కోణాన్ని ప్రేక్షకులకు చూపించబోతోంది మిల్క్ బ్యూటీ. శివశక్తిగా ఆమె నటించిన సినిమా 17న ప్రేక్షకుల ముందుకి రానున్న విషయం తెలిసిందే. ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్న తమన్నాను –'ఆఫర్లు లేక చిన్న సినిమాల్లో నటిస్తున్నారా?' అన్న ప్రశ్న ఎదురైంది. తమన్నా స్పందిస్తూ 'నా దృష్టిలో చిన్న సినిమా, పెద్ద సినిమా ఉండదు. కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా అవుతుంది. బాగోకపోతే చిన్న సినిమా అవుతుంది. కెరీర్ ప్రారంభంలో నేను నటించిన 'హ్యాపీడేస్' మూవీలో ఎనిమిది ప్రధాన పాత్రల్లో నేనొకదాన్ని. నాకు డ్యాన్స్ ఇష్టం కాబట్టి బాలీవుడ్ మూవీ 'స్త్రీ 2'లో ప్రత్యేక గీతంలో నటించాను. కానీ, అది పెద్ద హిట్ అవుతుందని నేను ఊహించలేదు. ఏది ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనేది మనం చెప్పలేం" అంటూ ఇంట్రెస్టింగ్ అనాలసిస్ వినిపిస్తోంది తమన్నా.



## డ్రాగన్‌లోకి రణవీర్?

ప్రశాంత్ నీల్ –ఎన్టీఆర్ కాంబోలో రాబోతున్న ప్రాజెక్టులో ఓ స్పెషల్ రోల్‌ను ప్రశాంత్ నీల్ డిజైన్ చేస్తున్నట్టు టాక్. ఈ రోల్ కోసం బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్‌సింగ్‌ని అప్రోచ్



అవుతున్నట్టు చెబుతున్నారు. పోలీస్ పాత్రలో రణ్‌వీర్‌సింగ్ కనిపిస్తాడన్నది లేటెస్ట్ టాక్. ఎంతవరకు నిజమో చూడాలి.

ఇక మూవీ టైటిల్ 'డ్రాగన్' అన్నది వినిపిస్తున్నదే. ఈ 'డ్రాగన్'ని ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యుత్తమ తీర్చిదిద్దుతానని ప్రశాంత్ ఇప్పటికే చెప్పినట్టు అనేక సార్లు కథనాలు వచ్చాయి. సినిమా స్క్రిప్ట్‌కోసం ప్రశాంత్ నీల్ టైమ్ తీసుకుంటున్నది అందుకేనన్న కథనాలూ లేకపోలేదు. ప్రశాంత్ నీల్ తీసిన కొన్ని సినిమాల్లోనే ది బెస్ట్ ఇదే అవుతుందన్న అంచనాలు పెరుగుతున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తోన్న ప్రాజెక్టుకు రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తున్నాడు.



## ఎందుకో.. ఆ వ్యత్యాసం

సినిమాల్లో నటీనటుల సమాన పారితోషికం గురించి ఇప్పటికే ఎంతోమంది మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ అసమానతలపై సమంత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన అభిప్రాయాన్ని తెలిపారు. హీరోయిన్స్ ఈ విషయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇద్దరూ ఒకేలా కష్టపడుతున్నప్పుడు పారితోషికాల్లో మాత్రం వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. "ఇప్పటికి నేను ఎన్నో సినిమాల్లో నటించాను. నటీనటులిద్దరూ ఒకేలా కష్టపడతారు. కానీ, వారికి ఇచ్చే పారితోషికాల్లో వ్యత్యాసం ఉంటుంది. సమానమైన డిమాండ్ ఉన్న పాత్రలు చేసినప్పటికీ పారితోషికం విషయంలో తేడా స్పష్టంగా కనిపిస్తుంది. పరిశ్రమలో నన్ను ఇబ్బందిపెట్టే విషయాల్లో ఇదీ ఒకటి. అందుకే నేను దీన్ని పునరావృతం చేయకూడదని భావిస్తున్నా. దీనిలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నా. గత పరిస్థితులను నేను మార్చలేను. మార్పు నాతోనే మొదలవ్వాలని నా సంస్థలో ఇలాంటి వ్యత్యాసం రాకుండా చూసుకుంటున్నాను" అని చెప్పారు. ఇక గతంలోనూ ఈ విషయంపై సమంత మాట్లాడారు. "నేను ప్రత్యక్షంగా కాకపోయినా ఈ విషయంపై పోరాడుతున్నాను. అలాగని సమానంగా పారితోషికం ఇవ్వాలని నేను పోరాడుతున్నట్లు కాదు.. కష్టాన్ని చూసి రెమ్యునరేషన్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. నా శ్రమ చూసి 'మేము మీకు ఇంత పారితోషికం ఇవ్వాలనుకుంటున్నాం' అని సినిమాకు చెందినవాళ్లే చెప్పాలి. అంతేకానీ నాకు ఇంత రెమ్యునరేషన్ ఇవ్వండి అని నేను యాచించాల్సిన అవసరం లేదు" అని చెప్పారు.

## ఓటీటీకి మ్యాడ్ కుర్రాళ్లు..

లేటెస్ట్‌గా టాలీవుడ్ చిత్రాల్లో హిట్ టాక్ తెచ్చుకున్న ప్రాజెక్టు –మ్యాడ్ స్క్వేర్ సీక్వెల్. యంగ్ హీరోలు నార్నె నితిన్, సంగీత్ శోభన్ అలాగే రామ్ నితిన్‌లతో దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించిన సాలిడ్ ఎంటర్టైనర్. ఈ చిత్రం ఏ అంచనాలతో వచ్చిందో.. థియేటర్స్‌లో అంతే రేంజ్ వసూళ్లు చేసి మాట నిలబెట్టుకుంది. ఇక ఈ చిత్రం థియేటర్స్‌లో దాదాపు రన్‌ని కంప్లీట్ చేసుకోవచ్చింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటిటి రిలీజ్‌కి రెడీ అవుతున్నట్టుగా సమాచారం. ఈ చిత్రం స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 25 నుంచే నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. పాన్ ఇండియా భాషల్లో కాకుండా కేవలం తెలుగులోనే ఈ చిత్రం రానున్నట్టుగా టాక్. మరి దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. చిత్రానికి భీమ్స్ సంగీతం అందించాడు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ నిర్మించాయి.

